epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక | తెలుగు దినపత్రిక

SAMAYAM

సంపుటి : 18 | సంచిక : 273 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 11,జూన్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131



## రేషన్ లబ్ధిదారులు
# 3.11 కోట్ల మంది

- నాలుగు విడతల్లో కొత్తగా 2.03 లక్షల కార్డుల మంజూరు
- పాత వాటిలో అదనంగా 29.81 లక్షల మంది సభ్యుల నమోదు
- మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా పత్రాల పంపిణీ యోచన

**జూన్ 10, సమయం న్యూస్ , హైదరాబాద్:** రాష్ట్రంలో రేషన్ లబ్ధిదారుల సంఖ్య మూడు కోట్లు దాటింది. కొత్తవారికి మంజూరు చేయడంతోపాటు.. ఇప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లను చేరుస్తున్న నేపథ్యంలో మే నెలాఖరు నాటికి లబ్ధిదారుల సంఖ్య 3,11,28,921కి చేరుకుంది.

**మీసేవ, కులగణన ద్వారా దరఖాస్తులు..**

ఈ సంవత్సరం జనవరి 26వ తేదీ నుంచి రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డుల మంజూరు ప్రక్రియ మొదలైంది. ఇదే సమయంలో పాత కార్డుల్లో కొత్త పేర్ల నమోదుకూ అవకాశం కల్పించాలని పౌరసరఫరాల శాఖ మార్గదర్శకాలు జారీచేసింది. అందుకు అనుగుణంగా మీ సేవతోపాటు కులగణన ద్వారానూ దరఖాస్తులు అందాయి. ఆయా దరఖాస్తులను పరిశీలిస్తూ విడతల వారీగా..జనవరి 26, ఫిబ్రవరి 28, ఏప్రిల్ 24, మే నెల 23 తేదీల్లో నాలుగు విడతల్లో కొత్తగా 2,03,156 కార్డులు మంజూరుచేశారు. అలాగే తొమ్మిది విడతల్లో పాత కార్డుల్లో కొత్త సభ్యులుగా 29,81,356 మంది పేర్లను నమోదుచేశారు. రేషన్‌కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ అని, ఇంకా పరిశీలించాల్సిన

తరువాయి 2లో



2లో

## వెయ్యి మంది బాలురు.. 907 మందే బాలికలు

- 2022లో తెలంగాణలో అత్యంత తక్కువ నిష్పత్తి నమోదు
- దేశంలో బాలురు 52.4%, బాలికలు 47.6 శాతం
- జనన, మరణాలపై కేంద్రం నివేదిక
- నికరంగా 1.67 కోట్లు పెరిగిన దేశ

## సమూల మార్పులా..
# కొత్తవారికే పరిమితమా?



- శాఖల కేటాయింపుపై కసరత్తు
- అధిష్ఠానంతో ముఖ్యమంత్రి రేవంత్ చర్చలు
- ఖర్గే, రాహుల్ గాంధీలతో సుదీర్ఘ మంతనాలు
- ఢిల్లీకి వెళ్లిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- నేడు హస్తినకు భట్టి విక్రమార్క!

2లో

## నేడు జస్టిస్ ఘోష్ కమిషన్ ముందుకు కేసీఆర్

- ఉదయం 11:30 గంటలకు విచారణ ప్రారంభం
- ఆయనతోపాటు పలువురు ముఖ్యనేతలు వెళ్లే అవకాశం

**జూన్ 10, సమయం న్యూస్ , హైదరాబాద్:** కాళేశ్వరంపై విచారణ తుది దశకు చేరుకుంటోంది. ఇన్నాళ్లూ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇటీవలే మాజీ మంత్రులనూ విచారించింది. బుధవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయనుంది. బూర్గుల రామకృష్ణారావు భవన్‌లో ఉదయం 11:30 గంటలకు ఈ విచారణ ప్రారంభంకానుంది.

తరువాయి 2లో






## పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నా..
# 100 శాతం మార్పు తీసుకురండి

- మహిళలపై నేరాలకు పాల్పడాలంటే భయపడాలి
- అనంతపురం ఘటనలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- నిందితులకు శిక్ష పడేలా చూడాలని ఆదేశం

**జూన్ 10, సమయం న్యూస్, అమరావతి:** 'మహిళలపై నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవనే హెచ్చరిక పంపేలా పోలీసులు వ్యవహరించాలి. నేరం చేయాలనే ఆలోచన రావటానికే భయపడే పరిస్థితి తీసుకురావాలి. రాష్ట్రంలో ఏ మూల మహిళలపై నేరాలు జరిగినా కఠినంగా వ్యవహరించాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాటు నేరగాళ్లపై నియంత్రణ లేకుండా పోయిందని.. గంజాయి, మాదక ద్రవ్యాలకు అలవాటుపడి చట్టమంటే లెక్కలేనితనంతో వ్యవహరించటానికి కొందరు అలవాటుపడ్డారని పేర్కొన్నారు. ఇప్పటికీ అదే బాటలో నడుస్తున్నారన్నారు. ఇలాంటి గంజాయి మూకలకు, నేరగాళ్లకు అడ్డుకట్ట వేయాలని, ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛనిస్తున్నానని చెప్పారు. 100 శాతం మార్పు తీసుకురావాలని అధికారులకు సూచించారు. అనంతపురంలో ఇంటర్మీడియట్ విద్యార్థిని హత్య, శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలంలో మైనర్

తరువాయి 2లో

# గుండె ముప్పు.. ఏఐతో గుర్తింపు



- సడన్ కార్డియాక్ అరెస్టుపై అంతర్జాతీయ పరిశోధన
- హోల్టర్ టెస్ట్‌తో 14 రోజులపాటు ఈసీజీల నమోదు
- భారత్ సహా ఆరు దేశాల్లో ఐదేళ్లపాటు 2.4 లక్షల ఈసీజీల పరిశీలన
- 10-15 రోజుల ముందే ప్రమాదకర సంకేతాలను పసిగట్టిన కృత్రిమ మేధ
- ఆకస్మిక మరణాల నివారణకు అవకాశాలు మెరుగు

2లో



## ఇరాన్‌పై దాడికి ఇజ్రాయెల్ సిద్ధం.. ఏర్పాట్లు షురూ!

అమెరికా అణుఒప్పందంపై చర్చించేందుకు మరోసారి సమావేశం కాబోతున్న తరుణంలో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. ఇరాన్‌పై దాడి చేసేందుకు ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కీలక ప్రదేశాలకు ఆయుధాల తరలింపు పనులు చురుగ్గా సాగుతున్నట్లు సమాచారం. ఈ మేరకు అక్కడి మీడియాలో

తరువాయి 2లో

epaper.samayamdaily.net
సమయం
APTEL/2006/18267
www.samayamdaily.net



## పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నా.. 100 శాతం మార్పు తీసుకురండి

(మొదటి పేజీ తరువాయి)

బాలికపై అత్యాచార ఘటనల పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన చంద్రబాబు.. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, నిఘా విభాగాధిపతి మహేష్ చంద్ర లడ్డా, సీఎంవో అధికారులతో మంగళవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష చేశారు. ఈ కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి అభియోగ పత్రాలు దాఖలు చేయాలని నిర్దేశించారు. బలమైన ఆధారాల్ని న్యాయస్థానాలకు సమర్పించి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీలైనంత వేగంగా ట్రయల్ పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. తొలుత డీజీపీ మాట్లాడుతూ.. ఈ రెండు కేసుల్లో దర్యాప్తు పురోగతి, ఇప్పటివరకూ తీసుకున్న చర్యల గురించి వివరించారు. అనంతపురంలో ఇంటర్ విద్యార్థినిని పరిచయస్థుడే హత్య చేశాడని, రామగిరి మండలంలో బాలికపై కొంతమంది చాలాకాలంగా అత్యాచారానికి పాల్పడుతున్నట్లు తేలిందని డీజీపీ చెప్పారు.

## నేడు జస్టిస్ ఘోష్ కమిషన్ ముందుకు కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

మేడిగడ్డ బ్యారేజీ కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సీపేజీ నేపథ్యంలో గత ఏడాది మార్చిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్‌తో ప్రభుత్వం న్యాయ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి బ్యారేజీల నిర్మాణ ఇంజినీర్లు, క్వాలిటీ కంట్రోల్, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్, సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్, నీటిపారుదల, ఆర్థిక శాఖల అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను విచారించడం, వారి నుంచి అఫిడవిట్లు తీసుకొని క్రాస్ ఎగ్జామినేషన్‌ను సైతం పూర్తిచేసింది. ఈ నెల 6న ఆర్థిక శాఖ మాజీ మంత్రి ఈటల రాజేందర్, 9న నీటిపారుదల శాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు విచారణకు హాజరయ్యారు. ఇప్పటివరకు మీడియా, కమిషన్‌లోని ఇంజినీర్ల సమక్షంలోనే విచారణ జరిగింది. నేడు కేసీఆర్ విషయంలో ఇదే పద్ధతిని అనుసరిస్తారా లేక కేవలం కమిషన్ అధికారుల వరకే పరిమితమై ఇన్‌కెమెరా విచారణ, క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తారా అన్నది చూడాల్సి ఉంది.

**పార్టీ నేతల చర్చలు**

కేసీఆర్‌తో భారాస నేతలు మంగళవారం మరోసారి సమావేశమై పలు అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. హరీశ్‌రావుతో కమిషన్ చర్చించిన విషయాలతోపాటు అదనంగా అడిగే అవకాశం ఉన్న అంశాల గురించి కూడా లోతుగా చర్చించినట్లు సమాచారం. బుధవారం కేసీఆర్ వెంట పార్టీ ముఖ్యనాయకులు కూడా రానున్నారు. విచారణ సమయంలో పరిమితంగా కొందరిని అనుమతించే అవకాశం ఉన్నందున తొమ్మిది మందితో కూడిన జాబితాను ముందుగానే ఇచ్చినట్లు తెలిసింది. ఇందులో హరీశ్‌రావుతోపాటు మధుసూదనాచారి, ప్రశాంత్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పద్మారావుగౌడ్, బండారి లక్ష్మారెడ్డి, మహమూద్ అలీ, ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌లు ఉన్నట్లు వినికిడి.

## ఇరాన్‌పై దాడికి ఇజ్రాయెల్ సిద్ధం.. ఏర్పాట్లు షురూ!

(మొదటి పేజీ తరువాయి)

ప్రచారం జరుగుతోంది. గత ఆదివారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా విదేశీ వ్యవహారాల నిపుణులు మేరీల్యాండ్‌లోని క్యాంప్ డేవిడ్ కార్యాలయంలో భేటీ అయ్యారు. ఇరాన్ అంశంలో అమెరికా వ్యూహం గురించి గంటలపాటు చర్చించారు. ఈ క్రమంలోనే ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు ఫోన్ చేసి దాదాపు 40 నిమిషాల పాటు మాట్లాడారు. ఆ తర్వాత నెతన్యాహు రక్షణశాఖ ఉన్నతాధికారులు, కీలక మంత్రులతో అత్యవసర భద్రత సమావేశం నిర్వహించారు. ఇరాన్‌లోని అణుకేంద్రాలు, అణుఆయుధాల ఉత్పత్తిలో ఇరాన్ వ్యవహరిస్తున్న తీరు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు అక్కడి మీడియా పేర్కొంది. మరోవైపు ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు సిద్ధమవుతున్నట్లు అమెరికా ఇంటెలిజెన్స్ వర్గాలు కూడా పదేపదే చెబుతున్నాయి. అయితే, దాడుల తీవ్రత ఎలా ఉంటుంది? ఎప్పుడు దాడులు చేసే అవకాశం ఉంది? దీనిపై ఇజ్రాయెల్ ప్రభుత్వం ఇప్పటికే తుది నిర్ణయం తీసుకుందా? అనే వివరాలు మాత్రం వెల్లడించలేదు.

**'అణు బూచి'ని చూపిస్తున్న ఇరాన్**

ఒకవేళ ఇజ్రాయెల్ దాడికి పాల్పడితే దీటుగా బదులిచ్చేందుకు ఇరాన్ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ప్రతిచర్యగా ఇజ్రాయెల్‌పై అణు ఆయుధాలను ప్రయోగించే అవకాశముందని ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ డైరెక్టర్ రఫేల్ గ్రోసీ ఇజ్రాయెల్ మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. '' ఇరాన్ అణుస్థావరాలపై దాడి జరిగితే ఇరానియన్లు చూస్తూ ఊరుకోరు. న్యూక్లియర్ ఆయుధాన్ని ఇజ్రాయెల్‌పై ప్రయోగించే అవకాశం ఉంది. దాని తీవ్రత ఊహకందని విధంగా ఉంటుంది. అంతేకాకుండా ఇరాన్ కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. అణ్వాయుధ వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పీటీ) నుంచి వైదొలగొచ్చు'' అని గ్రోసీ పేర్కొన్నారు.

**ఈ సారీ 'నో'!**

ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేసుకోకుండా నిలువరించేందుకు అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే మరోసారి అణు ఒప్పందం కుదుర్చుకోవడానికి అడుగులు వేస్తోంది. దీనిపై ఇటీవల ఒమన్‌లో ఉన్నతస్థాయి చర్చలు కూడా జరిగాయి. అయితే, అమెరికా ప్రతిపాదనను ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ విమర్శించారు. యూఎస్ ప్రతిపాదన తమ చర్యలకు పూర్తిగా వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించారు. న్యూక్లియర్ డీల్ కుదరకపోతే సైనిక చర్యలకు దిగుతామంటూ ట్రంప్ హెచ్చరికలు కూడా చేశారు. మరోసారి అమెరికా చర్చలకు సిద్ధమవుతున్న క్రమంలో ఈసారి కూడా 'నో' చెప్పే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అన్ని వైపుల నుంచి ఆ దేశంపై ఒత్తిడి పెంచేందుకే ఇజ్రాయెల్‌ను అమెరికా పురిగొలిపినట్లు తెలుస్తోంది

# రేషన్ లబ్ధిదారులు 3.11 కోట్ల మంది

(మొదటి పేజీ తరువాయి)

దరఖాస్తులు పెద్దసంఖ్యలోనే ఉన్నాయని పౌరసరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా..కొత్తగా మంజూరైన వారికి స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా రేషన్‌కార్డుల మంజూరు పత్రాలు అందించాలని రాష్ట్ర సర్కారు యోచిస్తున్నట్లు సమాచారం. ఆ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహించనున్నట్లు తెలిసింది.

**కుటుంబాల లెక్కలివీ..**

* కులగణన సర్వే మేరకు కుటుంబాల సంఖ్య: 1,15,71,457
* పాతవి, కొత్తవి కలిపి మొత్తం ఆహార భద్రత కార్డులు: 91,98,438
* రేషన్‌కార్డులు ఉన్న కుటుంబాల శాతం: 79.49

**2025 జనవరి 1 నాటికి పాత కార్డుల వివరాలిలా..**

| కార్డుల రకం | కార్డుల సంఖ్య | లబ్ధిదారులు |
|---|---|---|
| జాతీయ ఆహార భద్రత కార్డులు | 54,66,844 | 1,91,69,600 |
| రాష్ట్ర ఆహార భద్రత కార్డులు | 35,28,438 | 89,77,965 |
| మొత్తం | 89,95,282 | 2,81,47,565 |

# గుండె ముప్పు.. ఏఐతో గుర్తింపు...

నడి వయసుకు ముందే గుండె అలసిపోతోంది. కొందరు ఆడుతూ... పాడుతూ.. కసరత్తులు చేస్తూ.. పనులు చేసుకుంటూ.. ఉన్నట్టుండి కుప్పకూలుతున్నారు. ఆసుపత్రికి తరలించేలోగానే మృత్యువాత పడుతున్నారు. వైద్య నిపుణులు దీన్ని 'సడన్ కార్డియాక్ అరెస్ట్'గా చెబుతుంటారు. కనీసం చికిత్స అందించే అవకాశమైనా ఇవ్వకుండా ప్రాణాలు హరించే ఈ ముప్పు నుంచి తప్పించుకోలేమా? ముందస్తుగా గుర్తించలేమా? ఈ ప్రశ్నలకు ఆరు దేశాల్లో నిర్వహించిన ఓ అధ్యయనం సానుకూల సమాధానమిస్తోంది. ఇలాంటి ఆకస్మిక మరణాలకు ప్రధాన కారణాల్లో ఒకటి... గుండె లయ తప్పడం(అరిథ్మియా). దీన్ని 'కృత్రిమ మేధ(ఏఐ)' సాయంతో ముందస్తుగా గుర్తించవచ్చని ఈ అధ్యయనపత్రం స్పష్టంచేసింది. అమెరికా, భారత్, బ్రిటన్, ఫ్రాన్స్, చెక్ రిపబ్లిక్, దక్షిణాఫ్రికాలలో 2019 జనవరి 1 నుంచి 2024 జనవరి 1 వరకు అధ్యయనం చేశారు. హోల్టర్ టెస్ట్ ద్వారా 18 ఏళ్లు పైబడిన వారికి 14 రోజులపాటు తీసిన 2,47,254 ఈసీజీలను ఏఐతో అనుసంధానం చేసి... ప్యారిస్ సిటీ యూనివర్సిటీ, హార్వర్డ్ మెడికల్ స్కూల్, హైదరాబాద్‌కు చెందిన మెడికవర్ హాస్పిటల్స్ ప్రతినిధులు సంయుక్తంగా విశ్లేషించారు. ప్రమాదకర గుండెపోటు సంకేతాలను 1015 రోజుల ముందుగానే, 80% కచ్చితత్వంతో ఏఐ పసిగట్టినట్లు వెల్లడించారు. ఈ అంశాలతో అధ్యయనపత్రం 'యూరోపియన్ హార్ట్ జర్నల్'లో తాజాగా ప్రచురితమైంది. అధ్యయనకర్తల్లో ఒకరైన కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్, ఎలక్ట్రోఫిజియాలజిస్ట్ డాక్టర్ కుమార్ నారాయణన్ మరిన్ని వివరాలను 'ఈనాడు'కు వెల్లడించారు.

నగర జీవనంలో నిత్యం కాలంతోపాటు పరుగు పెడుతున్నారు. శారీరక శ్రమ తగ్గిపోయింది. జంక్‌ఫుడ్ పెరిగిపోయింది. ఒత్తిడి అధికమైంది. ఫలితంగా 30 ఏళ్లలోపే మధుమేహం, అధిక రక్తపోటు, ఊబకాయం వంటివి చుట్టుముడుతున్నాయి. గ్రామాల్లోనూ గతంతో పోల్చితే శారీరక శ్రమ తగ్గి, ఆహారపు అలవాట్లలో గణనీయ మార్పులు వచ్చాయి. ఈ ప్రభావం జీవనశైలి వ్యాధుల రూపంలో వెన్నాడుతోంది. మొత్తం గుండెపోటు బాధితుల్లో సుమారు 30% మంది యువత ఉంటుండగా... వీరిలోనూ సుమారు 50% మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే ఉంటున్నారు. సడన్ కార్డియాక్ అరెస్టు జరిగినప్పుడు.. రియాక్షన్ టైమ్ అంతగా ఉండదు. ఎక్కువ సందర్భాల్లో అంబులెన్సు వచ్చే సరికే చనిపోతుంటారు.

**హృదయ విద్యుత్ వ్యవస్థలో కుదుపు...**

సాధారణంగా మన గుండె నిమిషానికి 60100 సార్లు వరకు కొట్టుకుంటుంది. వ్యాయామం చేసినప్పుడు 170180 వరకు వెళ్లొచ్చు. వ్యాయామం ఆపేయగానే మళ్లీ సాధారణ స్థితికి వస్తుంది. 'అరిథ్మియా' అనేది గుండెలోని విద్యుత్ వ్యవస్థలో అకస్మాత్తుగా వచ్చే కుదుపు లాంటిది. ఇది జరిగినప్పుడు... కొందరిలో గుండె అతివేగంగా కొట్టుకుంటే, మరికొందరిలో తక్కువగా స్పందిస్తుంది. కొందరిలో రెండూ ఉండొచ్చు. ఇలా జరగడానికి గుండె రక్తనాళాల్లో పూడికలు ఏర్పడడం ప్రధాన కారణం. గుండె కింది గదుల్లో వేగం పెరిగినప్పుడు వెంట్రిక్యులర్ టాకీకార్డియా (వీటీ)కు దారితీస్తుంది. 'వీటీ'లో గుండె నిమిషానికి 300సార్లకు పైగా కూడా కొట్టుకోవచ్చు. ఇది సడన్ కార్డియాక్ అరెస్ట్, సడన్ కార్డియాక్ డెత్‌లకు దారితీయొచ్చు. గుండె లయలో లోపాలను నివారించడానికి మూడు దశాబ్దాలుగా ఇంప్లాంటబుల్ కార్డియోవెర్టర్ డీఫిబ్రిలేటర్(ఐసీడీ)ను వినియోగిస్తున్నా... ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా సడన్ కార్డియాక్ డెత్‌తో ఏటా 50 లక్షల మంది మృతి చెందుతున్నారు. ఈ మరణాల నివారణకు ఎన్నో ప్రయత్నాలు జరుగుతున్నా... ఫలితాలు అత్యధిక సందర్భాల్లో నిరాశాజనకంగానే ఉంటున్నాయి. అయితే అంతర్జాతీయంగా జరిగిన ప్రస్తుత పరిశోధన కొత్త ఆశలను చిగురింపజేస్తోంది.

**గుండెకు పరికరాన్ని అనుసంధానం చేసి...**

ఆరు దేశాల్లో పరిశోధనలో పాల్గొన్న వారికి రెండు వారాలపాటు 'హోల్టర్ టెస్ట్' నిర్వహించారు. హోల్టర్ టెస్ట్ అంటే.. ఒక పరికరాన్ని గుండెకు అనుసంధానం చేసి, శరీరం పైభాగంలో అమర్చుతారు. ఇది రోజులో గుండె కొట్టుకునే విధానాన్ని నమోదు చేస్తుంది. సాధారణంగా ఈసీజీ చేస్తే 1520 సెకన్లలో గుండె పనితీరును అంచనా వేసి చెబుతుంది. హోల్టర్ పరీక్షలో 14 రోజులపాటు ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడూ రికార్డు చేసుకుంటుంది. అలా భారీగా సేకరించిన హోల్టర్ ఈసీజీలను ఏఐకి అనుసంధానించి 'డీప్ లెర్నింగ్ బేస్డ్' విధానంలో విశ్లేషించారు. ఈ విధానం... సడన్ కార్డియాక్ అరెస్టుకు కారణమయ్యే 'వెంట్రిక్యులర్ టాకీకార్డియా (వీటీ)'కు సంబంధించిన ప్రమాదకరమైన సంకేతాలను 80% కంటే ఎక్కువ కచ్చితత్వంతో అంచనా వేసింది.

*** ముందుగా లక్షణాలేమైనా గుర్తించవచ్చా?**

అందరిలో కాకపోయినా.. 50 60% మందిలో కొద్దిరోజుల ముందే ముందస్తు ముప్పు సంకేతాలు వస్తుంటాయి. గుండెలో నొప్పి లేదా ఛాతీ నొప్పి, ఆయాసం, గుండె దడ, కళ్లు తిరగడం, బాగా నీరసించడం... వంటివి కనిపిస్తుంటాయి. సాధారణంగా ఇవి తీవ్రంగా ఉంటే వెంటనే వైద్యుల వద్దకు వెళ్తారు. అయితే కొన్ని సందర్భాల్లో ఇవి స్వల్ప నుంచి మధ్యస్థంగా ఉంటుండంతో.. వీటిని పట్టించుకోకుండా.. ఇవి సాధారణ లక్షణాలే అని వదిలేస్తున్నారు. తద్వారా ఉన్నట్టుండి ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారు.

*** ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దు**

ఇప్పటికే గుండెజబ్బుతో బాధపడుతున్నవారు, మధుమేహులు, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ బాధితులు, ఊబకాయులు, ధూమపానం అలవాటున్నవారు, నిత్యం ఒత్తిడిని ఎదుర్కొంటున్నవారు, వ్యాయామానికి దూరంగా ఉంటున్నవారు, కుటుంబంలో ఎవరైనా గుండెజబ్బుతో చనిపోయి ఉంటే.. అటువంటి వారు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. రోజూ కనీసం 40 నిమిషాలు శారీరక శ్రమ చేయాలి. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి. జంక్‌ఫుడ్, ఫాస్ట్‌ఫుడ్, కూల్‌డ్రింక్స్ తగ్గించాలి. ధూమపానం మానేయాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. రోజులో కనీసం 68 గంటలు నిద్రపోవాలి.

# సమూల మార్పులా.. కొత్తవారికే పరిమితమా?

హైదరాబాద్, దిల్లీ: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన ఏడాదిన్నర తర్వాత మంత్రివర్గ విస్తరణ చేపట్టగా.. ఇప్పుడు అందరి దృష్టి శాఖల కేటాయింపుపైకే మళ్లింది. మంత్రుల శాఖల్లో సమూల మార్పులు జరుగుతాయా లేదా విస్తరణలో కొత్తగా పదవులు దక్కించుకున్న వారికి శాఖల కేటాయింపుల వరకే ప్రక్రియ పరిమితం అవుతుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఒకరిద్దరు మంత్రుల విషయంలో పార్టీ అధిష్ఠానం అసంతృప్తితో ఉందని, వారి శాఖల్లో మార్పులు జరగవచ్చనే ప్రచారం కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతోంది. అయితే, మార్పులు జరిగితే ఒకరిద్దరికి పరిమితం కాదని, సమూలంగా జరిగే అవకాశం ఉంటుందని, లేదా విస్తరణలో అవకాశం పొందినవారికి శాఖలు కేటాయించడం వరకే పరిమితం కావొచ్చని మరికొందరు నాయకులు పేర్కొంటున్నారు. సోమవారం దిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి... ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. మంగళవారం ఉదయం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేతోనూ చర్చలు జరిపారు. అనంతరం అగ్రనేత రాహుల్‌గాంధీ, మల్లికార్జునఖర్గేలతో రేవంత్‌రెడ్డి సుదీర్ఘ మంతనాలు జరిపినట్లు తెలిసింది. దాదాపు రెండు గంటల చర్చల అనంతరం కూడా శాఖలపై స్పష్టత రాలేదని సమాచారం. కేసీ వేణుగోపాల్, ఖర్గేలతో జరిగిన చర్చల్లో ఒకరిద్దరు మంత్రుల పనితీరుపై లోతుగా చర్చ జరిగినట్లు తెలిసింది. సీఎం ఇంకా దిల్లీలోనే ఉన్నారు. శాఖల కేటాయింపుపై మరింత కసరత్తు కోసం అందుబాటులో ఉండాలని ఆయనను అధిష్ఠానం పెద్దలు కోరి ఉండొచ్చని పార్టీ నాయకులు చెబుతున్నారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంగళవారం రాత్రి దిల్లీ వెళ్లారు. అక్కడ వేగంగా జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఆయనే వెళ్లారా లేక అధిష్ఠానం పిలిచిందా అన్నదానిపై స్పష్టత లేదు. ఉప ముఖ్యమంత్రి భట్టి కూడా బుధవారం దిల్లీ వెళ్లనున్నట్లు తెలిసింది.

**ఇటు బుజ్జగింపులు.. అటు చర్చలు**

మంత్రివర్గ విస్తరణలో జి.వివేక్, వాకిటి శ్రీహరి, లక్ష్మణ్‌కుమార్‌లకు చోటు లభించగా... అవకాశం కో సం ఎదురుచూసినా రానివారు అసంతృప్తితో ఉన్నారు. ఒకవైపు వీరిని బుజ్జగించే పనిలో నిమగ్నమై ఉండగా, ఇప్పుడు శాఖల కేటాయింపుపై అధిష్ఠానం విస్తృతంగా చర్చలు జరపడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇద్దరు కీలక మంత్రుల వద్ద రెండేసి ముఖ్య శాఖలు ఉన్నాయి. ఓ మంత్రి నుంచి ప్రధానమైన ఓ శాఖను మార్చి.. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న ఓ శాఖను ఆయనకు ఇవ్వొచ్చని ప్రచారం ఉంది. అయితే, ఆయన పనితీరుపై అధిష్ఠానం అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. జనవరిలో మంత్రులతో నిర్వహించిన సమావేశంలోనూ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. మరో సీనియర్ మంత్రి వద్ద ఉన్న రెండు శాఖల్లో ఒక దాన్ని ఇంకో మంత్రికి ఇచ్చి... ఆయన వద్ద ఉన్న శాఖను ఈయనకు ఇచ్చే అవకాశం ఉన్నట్లు కూడా ప్రచారంలో ఉంది. అయితే మంత్రుల శాఖలను మార్చడానికి నిర్ణయిస్తే సమూల మార్పులకు దారితీస్తుందని, ఇది కొత్త సమస్యలను సృష్టించే అవకాశం ఉందని కొందరు పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వీలైనంత తక్కువ మార్పులు చేయడం లేదా కొత్తవారికి శాఖలు కేటాయించడం వరకే పరిమితం కావాలని సీఎం సూచించినట్లు ప్రచారం జరుగుతున్నా... దీనిపై స్పష్టత లేదు. కొత్త మంత్రులకు కూడా ముఖ్యమైన శాఖలు కేటాయించాలనే అభిప్రాయంతో అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కనివారితో పాటు ఓ మంత్రి సైతం అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారంలో ఉంది. తాజాగా మంత్రివర్గంలో చేరిన ఓ నాయకుడు తనకు కీలక శాఖ అప్పగించాలని అధిష్ఠానాన్ని కోరుతున్నట్లు తెలుస్తోంది.

**ముఖ్యమంత్రిని కలిసిన వివేక్**

మంత్రివర్గంలో కొత్తగా చేరిన జి.వివేక్ దిల్లీలో కేసీ వేణుగోపాల్, ఖర్గేలతో పాటు రేవంత్‌రెడ్డిని కలిశారు. వివేక్ వెంట ఆయన కుమారుడు, పెద్దపల్లి ఎంపీ వంశీ, మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్ ఉన్నారు. అనంతరం వివేక్ విలేకర్లతో మాట్లాడుతూ మంత్రులకు శాఖల కేటాయింపుపై అధిష్ఠానంతో ముఖ్యమంత్రి చర్చలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ఒకటి రెండు రోజుల్లో ఇది పూర్తవుతుందన్నారు. ఎవరికి ఏ శాఖ కేటాయించాలనేది ముఖ్యమంత్రి అధికార పరిధిలోని అంశమని అభిప్రాయపడ్డారు. పార్టీ నాయకత్వం సామాజిక న్యాయం పాటిస్తూ ఎస్సీ, బీసీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించిందన్నారు. పేదల కోసం కాంగ్రెస్ ఎలా పనిచేస్తోందో ప్రజలకు తెలియజేయాలని పార్టీ అధ్యక్షుడు ఖర్గే తనకు సూచించారని ఆయన తెలిపారు.

## నకిలీ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలి



*** భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్**

హైదరాబాద్: రైతులను మోసం చేస్తున్న నకిలీ విత్తన కంపెనీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతులు పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చేలా కంపెనీలతో చర్చించి తగిన న్యాయం చేయాలని కోరారు. సీడ్ కంపెనీల అక్రమాలతో మోసపోయిన గద్వాల జిల్లా రైతులు స్థానిక భారాస నేత విజయ్‌కుమార్ కురువ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నందినగర్‌లో మంగళవారం కేటీఆర్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. సీడ్ కంపెనీలు చేసిన మోసంతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆవేదనను విన్న కేటీఆర్.. గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సీడ్ కంపెనీలతో చర్చలు నిర్వహించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు.



# అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు చర్యలు తీసుకోండి

**: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జూన్10 (సమయం న్యూస్) : జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను చేపట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, అటవీ, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మారుమూల గిరిజన, అటవీ ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పన కోసం శాఖలు అటవీశాఖకు ప్రపోజల్స్ పంపించాలని సూచించారు. అభివృద్ధి పనులకు అటవీశాఖ నుంచి ముందస్తు అనుమతులు పొందాల్సిన అవసరం ఉందని, ప్రతి శాఖ పరస్పర సమన్వయంతో కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. విద్యుత్ లైన్‌ల ఏర్పాటుకు పరివేష్ పోర్టల్ ద్వారా అనుమతులు పొందాలని అధికారులకు స్పష్టంగా తెలిపారు. చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన మార్గదర్శకాలను ఇతర శాఖలకు అటవీశాఖ వేగంగా పంపించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా అటవీ అధికారి నాగిని భాను, ఆర్డీఓ రత్నాకళ్యాణి, సంబంధిత శాఖల ఇంజినీరింగ్, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగ అధికారులతో సమావేశం అయినా ఎమ్మెల్యే కాలేరు

అంబర్ పేట,జూన్, 10 (సమయం న్యూస్) : అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగా అధికారులతోని ప్రత్యేక సమావేశమై అంబర్ పేట నియోజకవర్గంలో జరగాల్సిన పలు అభివృద్ధి పనులకు పై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రశాంతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ప్రశాంత్, మనీషా, పృథ్వి, వర్క్ ఇన్స్పెక్టర్ లు నరేందర్, రవి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ జిల్లా కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జూన్ 10 (సమయం న్యూస్) : మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలో బోధన్ రోడ్ లో గాంధీనగర్ ఏరియాలో గల ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముందుగా నిర్మాణ పనులపై కలెక్టర్ మ్యాప్ పరిశీలిస్తూ పంచాయతీరాజ్ డిఇ పాండురంగారావు, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావును పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు,నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తి చేసి ఉపయోగం లోకి తీసుకురావాలన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు. హౌసింగ్ పీడీ మాణిక్యం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రేపు(జూన్ 12) తెలంగాణ ఎస్.సి., ఎస్. టి కమిషన్ పర్యటన

తెలంగాణ : మహబూబ్ నగర్ జూన్ 10( సమయం న్యూస్) : ఎస్.సి.,ఎస్.టి.కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,కమిషన్ సభ్యులు రేపు (జూన్ 12) జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. నేడు జూన్ 11 న మహబూబ్ నగర్ కు చేరుకుని రాత్రి బస చేస్తారని అన్నారు. తెలంగాణ ఎస్.సి.,ఎస్.టి.కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,సభ్యులు శ్రీమతి కుస్రం నీలా దేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీ నారాయణ,జిల్లా శంకర్, రేనికుంట్ల ప్రవీణ్ లు జూన్ 12 న కలెక్టర్ కార్యాలయం లో ఉదయం 10.30 గంటలకు భూ,అత్యాచార సమస్యలపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. లంచ్ అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు డి.సి.సి బ్యాంక్ సమీక్ష నిర్వహించి,సాయంత్రం 4.30 గంటలకు పోలేపల్లి సెజ్ ను సందర్శించనున్నట్లు కలెక్టర్ ఈ ప్రకటన లో తెలిపారు.

# "ఇందిర సౌర గిరి జల వికాసం" పథకం అమలు కు పకడ్బందీ చర్యలు

* **గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి ఇందిర సౌర గిరి జల వికాసం**
* **జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

మహబూబ్ నగర్ జూన్10( సమయం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఇందిర సౌర గిరి జల వికాసం" పథకం అమలుకు జిల్లాలో పకడ్బందీ అమలుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో కలిసి ఇందిర సౌర గిరి జల వికాసం పథకం పై సమావేశం పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ఆర్ఓఎఫ్ఆర్ పట్టేదారు లను మండల స్థాయి కమిటీ ద్వారా గుర్తించి భూగర్భ జల సర్వేలను నిర్వహించి, బోరు బావులు నిర్మించి, సోలార్ సిస్టం ద్వారా మోటార్స్ వినియోగంలోకి తీసుకువచ్చి డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఆర్టికల్చర్, వ్యవసాయం, సాగులోకి తీసుకువచ్చి రైతు యొక్క సమగ్ర ఆర్థిక



అభివృద్ధికి దోహదపడేలా చేయడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ప్రభుత్వ సూచనలు ప్రకారం సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆద్వర్యంలో క్షేత్రస్థాయిలో ట్రైబల్ వెల్ఫేర్, అటవీ శాఖ, గ్రౌండ్ వాటర్, హార్టికల్చర్, అగ్రికల్చర్, గ్రామీణ అభివృద్ధి, పంచాయితీ రాజ్, విద్యుత్, రెడ్కో, ఐటీడీఏ, రెవెన్యూ, సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారులతో మాట్లాడి వారి అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించి జూన్ 16 తేదీ లోగా జిల్లా స్థాయి కమిటీకి సమర్పించాలని అన్నారు. మండల కమిటీ అధికారులు ఎం.పి.డి.ఓ ల ద్వారా క్షేత్ర స్థాయిలో రైతులకు ఈ పథకం ఆవశ్యకతల గురించి వివరించాలన్నారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం ప్రకారం భూములను కలిగి ఉన్న గిరిజన రైతుల భూమి ఉత్పాదకత, సమగ్ర భూమి అభివృద్ధి, , ఉద్యాన, వ్యవసాయ పంటల ప్రణాళిక, సౌర పంపు సెట్ ఆధారిత నీటి పారుదల , జీవనోపాధి చర్యలకు సంబంధించి యూనిట్ ఖర్చు 6 లక్షల వరకు సబ్సిడీ అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ జీవో ప్రకారం జిల్లాలో 72 మంది గిరిజనులకు 116 లక్ష్యం గా పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో గండీడ్, మహమ్మదాబాద్, హన్వాడ, నవాబ్ పేట, మూసా పేట మండలంలలో ఆర్. ఓ. ఎఫ్.ఆర్ భూమి కలిగిన గిరిజన రైతులను గుర్తించినట్లు తెలిపారు. మండల కమిటీ ప్రతిపాదనలు తర్వాత జిల్లా స్థాయి అమలు, కొనుగోలు కమిటీ లో చర్చించి జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తో మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి.ఆర్.డి. ఓ నర్సింహులు, జడ్పీ సి.ఈ.ఓ వెంకట రెడ్డి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్దన్, ఉద్యాన శాఖ అధికారి వేణు గోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్, మిషన్ భగీరథ ఈ. ఈ పుల్లా రావు, తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ లో కొమ్మినేని శ్రీనివాసరావు

# అక్రమఅరెస్ట్ కు జర్నలిస్టులు ,ప్రజాసంఘాల నిరసన

బోధన్. జూన్ 10. సమయం న్యూస్ : సాక్షి ఆఫీస్ ల పై దాడి,సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినే శ్రీనివాసరావు అక్రమ అరెస్ట్ ముమ్మాటికీ పత్రికా స్వేచ్ఛ పై దాడిగానే పరిగణిస్తామని జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు అన్నారు. ఏపీ రాష్ట్రంలోసాక్షి మీడియా ఆఫీస్ లు,జర్నలిస్టుల దాడి అక్రమ అరెస్టులను ఖండిస్తూ మంగళవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షుడు పుట్ట వరద య్య,టియు సిఐ జిల్లా కార్యదర్శి బి.మల్లేష్,పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ కుమార్,వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల గంగాధర్ మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం పాలన వైఫల్యాలు,ప్రజలకు ఇచ్చిన హామీల అమలును ప్రశ్నిస్తున్న సాక్షి పత్రిక ,జర్నలిస్టుల పై అక్రమ కేసులు పెట్టడం,జర్నలిస్టులను అరెస్ట్ చేయడం రాజకీయ కక్ష సాధింపు చర్యని పేర్కొన్నారు.పత్రిక స్వేచ్ఛను,రాజ్యాంగ బద్ధ హక్కులను ఉల్లంగించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో చెల్లదని తెలిపారు.సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ రావు పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని,బేషరతుగా ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులు బండారి



సాయిలు,ఉమాకాంత్, రమేష్,జగన్ ,కడికే శివ,అంజి,మల్లికార్జున్,మోహన్,రాహుల్, తహెర్,ఐఎఫ్ టియు జిల్లా కార్యదర్శి దాల్ మల్క పోశెట్టి,అఖిల భారత ఐక్య రైతు సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి సుల్తాన్ సాయిలు,సాక్షి బోధన్ ఆర్ సి ఇంచార్జ్ గడ్డం గంగులు,సాక్షి టీవీ న్యూస్ చానల్ రిపోర్టర్ తోకల రవి,రిపోర్టర్ నల్వాల క్రిష్ణ, ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆజాది కా అమృత్ మహోత్సవం

* **శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ అధ్యక్షతన అంతర్జాతీయ యువ శాస్త్రవేత్తల సదస్సు, గ్లోబల్ యంగ్ అకాడమీ వార్షిక సర్వసభ్య సమావేశం**
* **విజ్ఞానశాస్త్రాల్లో సహానుభూతి, నైతికత, నిష్పాక్షికతలను భారత్ విశ్వసిస్తుంది – శ్రీ ధర్మేంద్ర ప్రధాన్**
* **వికసిత భారత్ సాకారమయ్యేలా, మానవుడే కేంద్రంగా అభివృద్ధి ముందుకురికేలా శాస్త్రవేత్తల్లో సహకార ధోరణి ఆవశ్యకం.. ఉమ్మడి లక్ష్యం, సహానుభూతి ఆవిష్కరణలకు స్ఫూర్తిగా ఉండాలి – శ్రీ ధర్మేంద్ర ప్రధాన్**

హైదరాబాద్ జూన్10(సమయం న్యూస్) : కేంద్ర విద్యా శాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ అధ్యక్షతన హైదరాబాద్ ఐఐటీలో ఈరోజు అంతర్జాతీయ యువ శాస్త్రవేత్తల సదస్సు, గ్లోబల్ యంగ్ అకాడమీ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి, భారత జాతీయ విజ్ఞాన శాస్త్రాల సంస్థ అధ్యక్షుడు ప్రొఫెసర్ అశుతోష్ శర్మ, హైదరాబాద్ ఐఐటీ నిర్వాహక మండలి (బోర్డ్ ఆఫ్ గవర్నర్స్) అధ్యక్షుడు శ్రీ బి.వి.ఆర్. మోహన్ రెడ్డి, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచంలోని నలుమూలల నుంచి ఈ సదస్సుకు హాజరైన యువ శాస్త్రవేత్తలకు తన ప్రసంగంలో శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం సందర్భంగా గ్లోబల్ యంగ్ అకాడమీలో కొత్తగా చేరిన 30 మంది సభ్యులను శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ అభినందించారు. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం భారత్‌ను, హైదరాబాద్ ఐఐటీని ఎంపిక



చేసినందుకు గ్లోబల్ యంగ్ అకాడమీని ఆయన అభినందించారు. ఈ సదస్సు కేవలం శాస్త్రవేత్తల సమావేశం మాత్రమే కాదనీ.. ఆశ, లక్ష్యం, ఉమ్మడి గమ్యాన్ని ప్రతిబింబించే వేదిక అని వ్యాఖ్యానించారు. సుధైక కుటుంబం (ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిత) అన్న భావన భారత్‌కు ఓ నినాదం మాత్రమే కాదనీ.. ఇక్కడ ఇదో జీవన విధానమని శ్రీ ప్రధాన్ స్పష్టం చేశారు. భారత్ విజ్ఞానశాస్త్రాన్ని విశ్వసిస్తుందనీ.. ఆ విషయంలో సహానుభూతి, నైతికత, నిష్పాక్షికతతో వ్యవహరిస్తుందని అన్నారు. విజ్ఞానాన్ని అందరితో పంచుకోవాలన్నారు. పేటెంట్లు కాదు, భాగస్వామ్యాలే భవితను తీర్చిదిద్దుతాయని స్పష్టం చేశారు. భారత అంతర్జాతీయ సంబంధాలకు ఈ విలువలే ప్రాతిపదిక అని మంత్రి వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ సౌర కూటమి, విపత్తు నిరోధక మౌలిక సదుపాయాల కూటమి, మిషన్ లైఫ్ (ఎల్ఐఎఫ్ఈ), ఇండియా సైన్స్ అండ్ రీసెర్చ్ ఫెలోషిప్ వంటి కార్యక్రమాలు విజ్ఞానశాస్త్రం ప్రాతిపదికన విశ్వ బంధుత్వం దిశగా భారత దృక్పథాన్ని ప్రతిబింబిస్తున్నాయన్నారు. శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు, విధాన నిర్ణేతలు ఏకతాటిపైకి వచ్చి అత్యంత బలహీనులను సాధికారులను చేసేలా వ్యవస్థాగత నిర్మాణాలు, పరిష్కారాలకు ఇది అత్యంత అనుకూలమైన సమయమని ఆయన పేర్కొన్నారు. విజ్ఞాన శాస్త్రాన్ని పరోపకారం దిశగా మళ్లించేందుకు ఈ సదస్సు వేదికగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వికసిత భారత్ లక్ష్యాన్ని సాకారం చేసుకోవడానికి, మానవుడే కేంద్రంగా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడానికి శాస్త్రవేత్తలు సహకార ధోరణితో మెలగాలని శ్రీ ప్రధాన్ కోరారు. 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో



భాగంగా హైదరాబాద్ ఐఐటీ ప్రాంగణంలో ఇతర ప్రముఖులతో కలిసి శ్రీ ప్రధాన్ మొక్కలు నాటారు. తల్లి గౌరవార్థం మొక్కను నాటడమన్నది చిన్న పనే అయినా విస్తృతమైన సందేశాన్నిస్తుందని, అమితంగా ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు. ప్రతిఒక్కరూ, ముఖ్యంగా అన్ని ప్రాంగణాల్లోని విద్యార్థులు ఈ హరిత ఉద్యమంలో ముందుండాలన్నారు. సుస్థిరమైన భవిష్యత్తు కోసం ప్రకృతిని కాపాడుకోవడానికి, రక్షించుకోవడానికి ప్రజలు ముందుకు రావాలని ఆయన కోరారు. గ్లోబల్ యంగ్ అకాడమీ (జీవైఏ), భారత జాతీయ యువ వైజ్ఞానిక సంస్థ (ఐఎన్ వైఏఎస్), భారత జాతీయ వైజ్ఞానిక శాస్త్రాల సంస్థ (ఐఎన్ఎస్ఏ) సహకారంతో హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీహెచ్) అంతర్జాతీయ యువ శాస్త్రవేత్తల సదస్సును (స్ఫాప్నికుల సదస్సు: అంతర్జాతీయ మార్పు దిశగా విజ్ఞానశాస్త్ర సాధికారత) నిర్వహిస్తోంది. భారత్‌లో మొదటిసారి నిర్వహిస్తున్న ఈ సదస్సు వారం రోజులపాటు జరగనుంది. అంతర్జాతీయ సవాళ్లకు విజ్ఞానశాస్త్ర ఆధారంగా పరిష్కారాలను అందించేలా.. రాబోయే తరం అంతర్జాతీయ వైజ్ఞానిక నిపుణులను ఒక్కచోటకు చేర్చడంలో ఇదో కీలకమైన మైలురాయి. ఈ సదస్సులో 60 దేశాలకు చెందిన 135 మంది అంతర్జాతీయ ప్రతినిధులతో పాటు 65 మంది జాతీయ ప్రతినిధులు పాల్గొంటారు. తద్వారా భాగస్వామ్యంలో వైవిధ్యాన్ని, సమ్మిళితత్వాన్ని గమనించవచ్చు. గ్లోబల్ యంగ్ అకాడమీ (జీవైఏ) వార్షిక సర్వసభ్య సమావేశం కూడా ఈ సదస్సులో భాగంగా ఉంది. అంతర్జాతీయ వైజ్ఞానిక సమాజంలో వర్ధమాన నిపుణుల మధ్య వివరణాత్మక చర్చలు, వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఇది అవకాశం కల్పిస్తుంది.

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం



# స్మార్ట్ సిటీ పనులను నిర్దిష్ట గడువుగా పూర్తి చేయండి



: బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

* నగర వ్యాప్తంగా పలు అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయి పరిశీలన....

వరంగల్ జూన్10( సమయం న్యూస్) : స్మార్ట్ సిటీ పనులను నిర్దిష్ట గడువుగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగర పరిధిలోని భద్రకాళి బండ్ తో పాటు బి ఆర్ నగర్, మడికొండ, కడిపికొండ, గోకుల్ నగర్ ప్రెసిడెన్సీ స్కూల్, రాజాజీ నగర్ కల్వర్టు తదితర ప్రాంతాల్లో



కమిషనర్ క్షేత్రస్థాయిలో సందర్శించి కొనసాగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని సమర్థవంతంగా పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భద్రకాళి బండ్ పైన 90% పనులను పూర్తి చేయడం జరిగిందని, డ్రైన్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఫినిషింగ్ వర్క్, గ్రానైట్ వర్క్, లైటింగ్ తో పాటు ఎంట్రెన్స్ గేట్ పనులను వారంలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బంధం చెరువు ప్రాంతంలోని రోడ్డు పనులు, సుబేదారి ప్రాంతంలోని డామినోస్ వద్ద కొనసాగుతున్న అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు, బి ఆర్ నగర్ లో స్మార్ట్ సిటీ అంతర్గత రోడ్ పనులను కడిపికొండ, మడికొండ ప్రాంతాలలో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులను ములుగు రోడ్డు ప్రాంతంలో రోడ్డు నిర్మిత పనులు గోకుల్ నగర్ లో తిరుమల బార్ నుండి ప్రెసిడెన్సీ స్కూల్ వరకు రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ ఈ శ్రీనివాస్ ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు డి ఈ లు రవి కిరణ్ రాజ్ కుమార్ ఏ ఈ లు రాగి శ్రీకాంత్ నరేష్ స్మార్ట్ సిటీ ప్రతినిధులు ఆనంద్ ఓలేటి లక్ష్మారెడ్డి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాప్ , ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్నీ పరిశీలించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి జూన్ 10 ( సమయం న్యూస్) : పటాన్చెరు మండలం లోని రుద్రారం గ్రామంలో ఉన్న రేషన్ షాప్ నంబర్ 2, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచిత నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. సన్న బియ్యం లబ్ధిదారులతో మాట్లా డుతూ బియ్యం తీసుకున్నారా ? ఎలా ఉన్నాయి? ఇంట్లో ఎంతమంది ఉన్నారు? అంటూ లబ్ధిదారులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలిస్తూ ఇండ్లను నాణ్యతతో కట్టాలన్నారు. బేస్మెంట్ పూర్తి చేసిన వారికి లక్ష రూపాయలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, పురుగు మందులపై విక్రయాలపై సమాచారం ఇవ్వండి

* వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ జూన్ 10( సమయం న్యూస్) : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో వుంచుకోని రైతన్న నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు చర్యలకై వరంగల్ కమిషనరేట్ పోలీసులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన ప్రచార పోస్టర్లను మంగళవారం పోలీస్ కమిషనర్ అధికారులతో కలసి ఆవిష్కరించారు.ఈ నకిలీ విత్తనాల నియంత్రణకై వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు, వ్యక్తులు రైతన్నను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను, పురుగు మందులు విక్రయిస్తుతే పిడి యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరుగుతుందని. నకిలీ విత్తనాలను విక్రయాలను నియంత్రియించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని. ఇప్పటికే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం ఒక కోటి 23 లక్షల విలువ నకిలీ పురుగు మందులు, విత్తనాలతో పాటు పెద్ద ఎత్తున గడ్డి మందును స్వాధీనం చేసుకోవడం తో పాటు 14మంది నిందితులను అరెస్ట్




చేసి జైలుకు తరలించడం జరిగిందని. ఇకపై ఎవరైనా నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఫోన్ నంబర్ 7799848333 ఫోన్ నంబరకు సమాచారం అందించాలని.సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుంచబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, డేవిడ్ రాజు, ఇన్స్ స్పెక్టర్ విశ్వేశ్వర్ పాల్గొన్నారు.



## హైదరాబాద్ అంతటా విస్తరణపై చర్చించడానికి కమిషనర్ ను కలిసిన లైట్‌హౌస్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ గణేష్ నటరాజన్

హైదరాబాద్ జూన్10: హైదరాబాద్‌లోని అన్ని జోన్‌లలో లైట్ హౌస్ నైపుణ్య అభివృద్ధి కేంద్రాల విస్తరణపై చర్చించడానికి లైట్ హౌస్ కమ్యూనిటీస్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ గణేష్ నటరాజన్, GHMC కమిషనర్ శ్రీ R.V. కర్ణన్ తో సమావేశమయ్యారు. నైపుణ్య అభివృద్ధి మరియు కెరీర్ సంసిద్ధత కార్యక్రమాల ద్వారా పేద యువతకు జీవనోపాధి అవకాశాలను పెంచడానికి సహకారాన్ని బలోపేతం చేయడంపై ఈ సమావేశం దృష్టి సారించింది.

# మాతృ మరణాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

* జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జూన్10( సమయం న్యూస్) : మంగళవారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, మాతృ మరణాల నివారణపై *జిల్లా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, ఏఎన్ఎం,ఆశ కార్యకర్తలు సంబంధిత సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గర్భస్థ స్త్రీ శిశు మరణాలను తగ్గించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు, వైద్య చికిత్స నిమిత్తం ం వచ్చే వారికి క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు



లేకుండా వైద్య సేవలు అందించాలని సూచించారు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా సబ్ సెంటర్ల వారిగా వివరాలను గర్భిణీ స్త్రీల వివరాలు సేకరించాలని ప్రభుత్వ సూచనల ప్రకారం ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు, వారికి కావలసిన వైద్య సూచనలు సలహాలు అందిస్తూ హై రిస్క్ కేసులు ఉన్నట్లు అయితే సంబంధిత ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు రిఫర్ చేయాలన్నారు, వారు ఇచ్చే సూచనలు, మందులు వాడుతున్న విషయాన్ని సరి చూసుకోవాలన్నారు. మెటర్నల్ మరణాలు జరగకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉంటూ జిల్లాలో వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్ రవి రాథోడ్ డిఎం అండ్ హెచ్ ఓ, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ప్రమీల రావు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గూడూరు సూపరిడెంట్ డాక్టర్ వీరన్న హెచ్ ఓ డి ప్రొఫెసర్ గానకాలజిస్ట్ డాక్టర్ శ్రీవిద్య, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సారంగపాణి డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ శ్రవణ్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ సురేష్ డాక్టర్ మౌనిక డాక్టర్ జ్వేలిత డాక్టర్ విరాజిత డాక్టర్ ప్రవీణ్, ఓబిలిశెట్టి రామకృష్ణ, అనిల్, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్స్ సిస్టర్లు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



**కాబినెట్ మంత్రిగా నిన్న ప్రమాణ స్వీకారం చేసిన జగిత్యాల జిల్లా ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం నాడు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి మంత్రి లక్ష్మణ్ కుమార్ పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి మంత్రి లక్ష్మణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.**

## స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్ కొరకు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోండి

* **పోస్టర్ ఆవిష్కరించిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

అంబర్ పేట, జూన్,10(సమయం న్యూస్) : తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలలో నాలుగవ తరగతి లో ప్రవేశం కొరకు అర్హులైన విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కోరారు. ఈరోజు కలెక్టరేట్ లో జిల్లా క్రీడా యువజన సంక్షేమ అధికారి సుధాకర్ రావు తో కలిసి ఆయన పోస్టర్ ను ఆవిష్కరించారు. తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్స్ లో ప్రవేశం కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఇందుకు సంబంధించిన ప్రక్రియ ఏడవ తేదీన ప్రారంభమైందని 15జూన్ సాయంత్రం ఐదు గంటల వరకు ఆన్ లైన్ ప్రక్రియ కొనసాగుతుందని ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.




మండల విద్యాశాఖ అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు ఈ విషయంలో తగిన చొరవ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. హైదరాబాద్ జిల్లాలో మండల జిల్లా స్థాయి ఎంపిక కొరకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని డివైస్ ఎస్ ఓ సుధాకర్ రావు తెలిపారు

## గర్భిణి స్త్రీ లను గుర్తించి తొందరగా రిజిస్ట్రేషన్ చేయండి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న.**

పెద్దపల్లి జూన్10( సమయం న్యూస్) : ఈరోజు సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయములోని మినీ సమావేశ మందిరము నందు ఆశ నోడల్ పర్సన్స్ లకు సమీక్షా సమావేశమును జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, పెద్దపల్లి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి గారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ నోడల్ పర్సన్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీని ట్రాక్ చేయాలని, ఎర్లీ రిజిస్ట్రేషన్ అనగా 12 వారాల లోపే నమోదు చేయాలని అన్నారు. తద్వారా గర్భిణీలకు సరియైన వైద్య పరీక్షలు అందించవచ్చు అని అన్నారు. అలాగే హై రిస్కు గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి తగిన చికిత్సలు అందేలా చూడాలి అని అన్నారు. వద్దుఅనుకున్న గర్భధారణ అయినచో లేదా గర్భ నిరోధక సాధనములు విఫలం అయి గర్భాధారణ అయిన వారు 12 వారాల లోపు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితముగా ఎం.టి.పీ. అంటే గర్భస్రావం చేయించుకోవచ్చు అని



అన్నారు. పిల్లలకు ఆరు నెలల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి అని అన్నారు. గర్భిణీ స్త్రీలకు ఒకటి మరియు రెండవ చెకప్ స్థానిక ఆరోగ్య కేంద్రంలో మూడవ, నాలుగవ చెకప్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం , ప్రధాన ఆసుపత్రి, పెద్దపల్లి, సామాజిక ఆరోగ్య కేంద్రాలు సుల్తానాబాద్ మరియు మంథని యందు జరిగేలా చేయాలని ఆదేశించారు. తద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను పెంచాలని అన్నారు. కొందరు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పొందుటకు అయిష్టతకు కారణాలు తెలుసుకోవాలి అని అన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లల కోసం ఓ.ఆర్.యస్., జింక్ కార్నర్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



## శానిటేషన్ సిబ్బందికి శిక్షణ తరగతులు

సుల్తానాబాద్ జూన్10(సమయం న్యూస్) : సుల్తానాబాద్ కేజీబీవీలో నిర్వహించిన శానిటేషన్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణా తరగతిని డీఈఓ శ్రీమతి మాధవి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ - “హాస్టళ్లను పరిశుభ్రంగా ఉంచడంలో శానిటేషన్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారు. అందువల్ల వారి పనితీరు మెరుగుపడేందుకు శిక్షణ ఎంతో అవసరం. ఈ శిక్షణ ద్వారా వారు మరింత వృత్తిపరంగా సేవలు అందించగలరు” అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ శిక్షణలో హైదరాబాద్ IHM (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్) లో శిక్షణ పొందిన DRPలు పాల్గొని, కేజీబీవీలు, మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్స్, యూఆర్సులు, TSWEIRS హాస్టల్స్ లో పని చేస్తున్న శానిటేషన్ సిబ్బందికి ప్రామాణిక పద్ధతుల్లో శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో జీసిడివో కవిత , స్పెషల్ ఆఫీసర్ స్వప్న, DRP సంధ్య, రాణి, రజిత పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలి

- **అన్ని మతాలకు చెందిన పవిత్ర స్థలాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**
- **అసత్య ప్రచారం చేసి శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు**
- **జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నయీముద్దీన్**

జిన్నారం, జూన్ 10, సమయం న్యూస్ : మండలంలో శాంతిభద్రతల దృశ్య వివిధ కుల, మతాలకు చెందిన



పవిత్ర స్థలాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నయీముద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గుడులు, మసీదులు ,చర్చలు, ఇతర కుల సంఘాల వద్ద అత్యాధునిక హై రిజల్యూషన్ సీసీ కెమెరాలు అత్యవసరంగా ఏర్పాటు చేయాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. ఇటి విషయాన్ని ఆయా సంఘాల కమిటీ బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుందని ,శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించవలసిందిగా సూచించారు. వాస్తవాలు తెలియకుండా ప్రజలను రెచ్చగొట్టే విధంగా అసత్య ప్రచారాలు చేస్తే, ప్రజాశాంతికి భంగం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, అట్టి వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. సామాజిక మధ్యమాలలో రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన, పోస్టులు పెట్టిన చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మున్సిపల్ వార్డుల విభజనను సరిచేయండి

- **గడ్డపోతారం మున్సిపాలిటీ అఖిలపక్ష నాయకుల వినతి**

జిన్నారం, జూన్ 10, సమయం న్యూస్ : గడ్డపోతారం మున్సిపాలిటీ వార్డుల విభజనను, ఓటర్ లిస్టును సరిచేయాలని అఖిలపక్షం నాయకులు గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ జైత్రం నాయక్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ప్రస్తుతం ఉన్న ఓటర్ లిస్ట్ ను, వార్డుల విభజనను సరిచేయాలని నాయకులు సూచించారు. గ్రామాల వారీగా వార్డుల విభజన ఉండాలని మున్సిపల్ కమిషనర్ ను కోరుకున్నారు.ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు కలిసి కమీషనర్ జైత్రం నాయక్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు ,పాల్గొనడం జరిగింది.

# 26 నుండి జూలై 24 వరకు ఆషాడ మాస బోనాలు

**బోనాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్లు మంజూరు**

**హైదరాబాద్ సాంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా బోనాల ఉత్సవాలు**

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పగడ్బందీ ఏర్పాట్లు చేయాలి**

**అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ పొన్నం ప్రభాకర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ**






హైదరాబాద్ జూన్10( సమయం న్యూస్) : ఈనెల 26 నుండి జూలై 24 వరకు నిర్వహించు ఆషాడ మాస బోనాలను రంగ రంగ వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమపొన్నంప్రభాకర్,రాష్ట్రదేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎంసిహెచ్ఆర్డి తుంగభద్ర బ్లాక్ లో ఆషాడ బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ,రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆషాడ బోనాల ఉత్సవాల నిర్వహణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. ఉత్సవాలు ఈనెల 26 నుండి ప్రారంభమై జూలై 24 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 26న గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి ఆలయంలో ఉత్సవాలు ప్రారంభమవుతాయని అన్నారు. జూన్ 29న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానంలో ఎదుర్కోలు, 13న రంగం(భవిష్యవాణి) నిర్వహించడం జరుగుతుందని, జూలై 1న బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ ఆలయంలో కళ్యాణం, పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమం, జూలై 20న సింహ వాహిని మహంకాళి ఆలయం, మీరాళం మండి శ్రీ మహా కాలేశ్వర దేవాలయం, శాలిబండ శ్రీ అక్కన్న మాదన్న ఆలయం, చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం, కార్వాన్ శ్రీ దర్బార్ మైసమ్మ దేవస్థానం, కార్వాన్ సబ్జి మండి శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం, బల్కంపేట్ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో ఆషాడ బోనాలను లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం 28 ప్రధాన దేవాలయాలకు పట్టు వస్త్రాలు సమర్పిస్తుందని అందులో దేవాలయాల్లో మంత్రులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని మిగతా 19 దేవాలయాల్లో ఈవోలు, దేవాదాయ శాఖ అధికారులు ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. ఏనుగు అంబారీ ఊరేగింపు జూలై 14న శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో,20 న శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానం సబ్జీ మండి, జూలై 21న అక్కన్న మాదన్న దేవస్థానం అంబారీ ఏనుగు ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రధాన దేవాలయాల వద్ద రోడ్లకు మరమ్మత్తులు చేపట్టవలసిందిగా, దేవస్థాన పరిసరాలు పరిశుభ్రంగా, హైజానిక్ గా ఉండేలా శానిటేషన్ పనులు చేపట్టాలని, దేవాలయాల చుట్టూ వీధి దీపాలు ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. భక్తులకు సురక్షిత మంచినీరు అందించాలని, నీటి ప్యాకెట్లు పంపిణీ చేయాలని, ప్రధాన ఆలయాల వద్ద నేటి ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేందుకు సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉంచాలని హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ అండ్ ఎస్ బి అధికారులను, బస్టాండ్లలో, రైల్వే స్టేషన్లలో, దేవాలయాల వద్ద భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఐసిడిఎస్ సహకారంతో అందించాలని మంత్రులు సూచించారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ముందుగా దేవాలయాల్ని సందర్శించి తదుపరి ప్రణాళిక ప్రకారం సిబ్బందితోపాటు ఫైర్ ఇంజన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో దేవాలయాలు ఇతర ప్రాంతాల్లో భారీ కేట్లతోపాటు , వాటర్ ప్రూఫ్ జనరేటర్లు, షామియానాలు అలాగే మ్యాట్స్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో భక్తుల రద్దీ దృష్ట్యా గత బోనాల్లో కేటాయించిన బస్సుల కంటే అధికంగా ఆర్టీసీ బస్సులను కేటాయించటం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. బోనాల ఉత్సవాలలలో700 కళాకారులచే సంస్కృతి కార్యక్రమాలు, ప్రదర్శనలు అద్భుతంగా చేపట్టనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. నలుబై దేవాలయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు అలాగే అమ్మవారి ఊరేగింపులో కళా ప్రదర్శనలు చేపట్టనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఆషాడ బోనాలు ఢిల్లీ తో పాటు విజయవాడలో కూడా నిర్వహించనున్నట్లు అలాగే భ్రమరాంబ శ్రీశైలం దేవాలయాలను కూడా బోనాల ఏర్పాట్లు చేపట్టాలని మంత్రి అధికారుల ఆదేశించారు . వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు చేపట్టాలని వచ్చే భక్తులు, ప్రజలకు వైద్య సేవలు అందాలని సూచించారు. గోల్కొండ వద్ద 6 క్యాంపులు, సిపిఆర్ ట్రైనింగ్ సెంటర్ ను అలాగే అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలని మిగతా 30 దేవాలయాల పరిధిలో మెడికల్ క్యాంపు లతోపాటు అంబులెన్స్ ను అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు.



# విద్యుత్ దీపాలను పరిశీలించిన కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

అంబర్ పేట, జూన్, 10 (సమయం న్యూస్) : అంబర్ పేట కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ డివిజన్లోని చెన్నారెడ్డి నగర్ లో సోమవారం రాత్రి విద్యుత్ దీపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంబంధిత సిబ్బంది స్థానిక నాయకులతో కలిసి చెన్నారెడ్డి నగర్, బాపునగర్ లో వెలగని విద్యుత్ దీపాలని పరిశీలించి వెంటనే సంబంధిత సిబ్బందిచే బాగు చేయించడం జరిగింది, అలాగే కుంగిపోయిన మ్యాన్ హోల్స్ ని పరిశీలించిన కార్పొరేటర్ వీలైనంత త్వరగా పూర్తి చేయిస్తానని స్థానికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు చలం, చిమ్మి,సంతోష్‌చారి,రేఖ,విద్యుత్ సిబ్బంది సాయి,స్థానిక బస్తి ప్రజలు బాబు రావు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# దేశంలో సుస్థిర పాలన నడుస్తుంది

- **బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కావలి ఐలేష్**

గుమ్మడిదల ,జూన్ 10 ,సమయం న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో సుస్థిరపాలన సాగుతుందని గుమ్మడిదల బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కావలి ఐలేష్ అన్నారు. మంగళవారం గుమ్మడిదల మండలంలోని కొత్తపల్లి నల్లవల్లి గ్రామాలలో పర్యావరణ పరిరక్షణ ,వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐలేష్ మాట్లాడుతూ భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోడీకి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను కింది స్థాయి ప్రజల వరకు వివరించాలని అన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎన్నికల ఖర్చులు ప్రతి మనిషికి సగటున్న 1500 రూపాయలు ఖర్చవుతుందని, భారాన్ని తగ్గించేందుకే వన్ నేషన్ వన్ ఎలక్షన్ నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కొత్తపల్లి, నల్లవల్లి గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వారు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాకేష్, సంజీవ, రాజు, వీరారెడ్డి, ముత్యాల గౌడ్, సత్యనారాయణ ,రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా ఉత్సవాలు ఘన్సంగానిర్వహించాలి

- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా**

జనగాం జూన్10( సమయం న్యూస్) : 11వ అంతర్జాతీయ యోగా ఉత్సవాల సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ను మంగళవారం జనగామ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగ ప్రాణ యామం తోపాటు ధ్యానం చేయడం వలన శారీ రకంగానే కాకుండా మానసికంగా కూడా ఆరోగ్యాన్ని పెంపొందించు కోవచ్చు నని, తద్వారా నిత్యం ఉల్లాసంగా ఉండేందుకు దోహదపడుతుందన్నారు. ఈ నెల 21వ తేదీన మినీ స్టేడియంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రజలు, జిల్లా అధికారులు తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అశోక్ కుమార్, జిల్లా అధికారిని డాక్టర్ మమత, డిపిఎం కుమార్ పాల్గొన్నారు.



# పదోన్నతులతోపాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

- **వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్**

హనుమకొండ జూన్10(సమయం న్యూస్) : పోలీస్ అధికారులకు పదోన్నతులతో పాటు బాధ్యతలు పెరుగుతాయని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. కాజీపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శివ కృష్ణ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సోమవారం సీపీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్క



అందజేశారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ భుజాలపై సీపీ చేతుల మీదుగా నక్షత్రాన్ని అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు

# కృష్ణంరాజును దాచి పెడుతోంది ఎవరు..?

అమరావతి మహిళల్ని వేశ్యని వాదిస్తున్న VVR కృష్ణంరాజు అనే వ్యక్తికి హైదరాబాద్‌లో వైసీపీ నేతలు షెల్టర్ ఇచ్చినట్లుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. అయన గతంలో పోలీసులు రెయిడ్స్ చేసిన వీడియోలు చూపించి తాను చెప్పినదానికి అవే ఆధారాలు అని అడ్డగోలు వాదనలతో వీడియోలు రిలీజ్ చేస్తున్నాయి. ఏపీ పోలీసులు ఆయనను పట్టుకునేందుకు నిఘా పెట్టారు. ఆయనకు ఎవరు సహకరిస్తున్నారో ఎక్కడ ఉన్నారో



కనిపెట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ కేసు విషయంలో జాతీయ మహిళా కమిషన్ కూడా సీరియస్ అయింది. సుమోటోగా కేసును తీసుకుని ఏపీ డీజీపీకి నోటీసులు జారీ చేసింది. ఏం చర్యలు తీసుకున్నారో మూడు రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఆదేసించింది. ఎన్‌సీడబ్ల్యూకు నివేదిక సంపాల్సిన సమయానికి ఆయనను అరెస్టు చేయాల్సిన అవసరం పోలీసులపై పడింది. అయితే పోలీసులు ఆయన ఎవర్ని సంప్రదిస్తున్నారు, ఎవరు కాపాడుతున్నారు అన్న విషయాలను తెలుసు కోవడానికే నిఘా పెట్టి ఉంచారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ప్రస్తుతం అమరావతి మహిళలపై వేశ్యలనే ముద్ర వేసే ప్రయత్నం చేసిన వ్యవహారం జాతీయ స్థాయిలో దుమారం రేగుతోంది. నిందితుల్ని అంత ఆషామాషీగా వదిలే అవకాశాలు కనిపించడం లేదు. జర్నలిజం ప్రమాణాల పైనా చర్చ జరుగుతోంది. రాజకీయ పార్టీలు నిర్వహించే చానళ్లలో వ్యక్తులు ఇలా ఎవరి పైనైనా ఇష్టం వచ్చినట్లుగా వ్యాఖ్యలు చేయవచ్చా అన్నది చర్చనీయాంశం అవుతోంది..



కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ నియమితులైన మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సెన్సార్ బోర్డు మెంబర్ అక్కల సుధాకర్. తనకు పార్టీలో సముచిత స్థానం కల్పించినందుకు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన బొంతు రామ్మోహన్

# జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

*** జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ సి.హెచ్. రమేష్ బాబు**

భూపాల్ పల్లి జూన్10(సమయం న్యూస్) : జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో జూన్ పద్నాల్గవ తారీఖున జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని గౌరవనీయులు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారు శ్రీ సి.హెచ్. రమేష్ బాబు గారు తెలిపారు. మంగళవారం పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవనీయులు జిల్లా ప్రధాన న్యాయమూర్తిగారు మాట్లాడుతు రాజి మార్గాన్ని ఎంచుకొని వివాదరహిత జీవితాలను గడిపే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. కేసుల్లో రాజీపడితే ఇరువర్గాలకు మంచిదని అన్నారు. పెద్దఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలనీ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీ ఏ. నాగరాజు గారు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీ ఎస్. ఆర్. దిలీప్ కుమార్ నాయక్ గారు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీమతి జి. అఖిల గారు, జిల్లా అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్ గారు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ గారు, డి.ఎస్.పి సంపత్ రావు గారు, సర్కిల్, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



# "అమ్మ మాట - అంగన్వాడి బాట" కార్యక్రమంపై సమీక్ష

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూన్10 (సమయం న్యూస్) : భూపాలపల్లి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి గారు "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమంపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల పనితీరు, పిల్లల నమోదు, మరియు కార్యక్రమ ప్రచార పద్ధతులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి గారు మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలు పిల్లల సమగ్ర అభివృద్ధికి పునాదులని, వాటి ప్రాముఖ్యతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ నెల జూన్ 10 నుండి 17వ తేదీ వరకు జిల్లాలోని ప్రతి గ్రామంలో "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమంపై విస్తృత ప్రచార ర్యాలీలు , గ్రామాలలో టాం టాం లు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ ఆధికారి శ్రీమతి మల్లీశ్వరి గారు మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ టీచర్ తమ పరిధిలోని పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేలా ప్రోత్సహించాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడీ కేంద్రాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, వారిని చైతన్యపరచాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో మహదేవపూర్ సిడిపిఓ శ్రీమతి రాధిక గారు మరియు ఇతర సూపర్వైజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లకు కార్యక్రమ అమలుపై తగిన దిశానిర్దేశం చేశారు.





## మెరుగైన వైద్య సేవలు అందించాలి

*** బస్తీ దావఖాన ని ఆకక్షికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట జూన్10(సమయం న్యూస్) : వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట పట్టణం లోని కుడకుడ బస్తీ దావఖానను మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. తదుపరి ఓపి రిజిస్టర్, ఫార్మసి స్టోర్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఏమైనా మందులు కావాలంటే ముందుగానే తెలియజేయాలని సూచించారు. అక్కడే ఉన్న ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని సిబ్బంది మంచిగా వైద్యం చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిషా, ల్యాబ్ టెక్నీషియన్ రేవతి, స్టాఫ్ నర్స్ రమాదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత నిర్మాణం లో ప్రతిఒక్కరు కృషి చేయాలి

*** రాష్ట్ర మున్సిపల్, పరిపాలన శాఖ సెక్రటరీ టి కే శ్రీదేవి**

కొడంగల్ జూన్10 (సమయం న్యూస్) : ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేవిధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పురపాలక పరిపాలన కమిషనర్ మరియు డైరెక్టర్ టి.కే. శ్రీదేవి తెలిపారు. మంగళవారం కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, తడి, పొడి చెత్త విభజనపై ఇంటింటికి అవగాహన, ఆరోగ్య శిబిరాల నిర్వహణ, మురుగు కాలువల్లో పూడికతీత పనులు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి సిడిఎంఏ టి.కే. శ్రీదేవి కడ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణ పరిరక్షించలేకపోతున్నామన్నారు. మహిళా స్వయం సంఘాల సభ్యులచే టెంట్ హౌస్ లను ఏర్పాటుచేసి ప్లాస్టిక్ సంబంధించిన సామాగ్రి సరఫరా లేకుండా శుభ కార్యక్రమాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. దేశ వ్యాప్తంగా పర్యావరణాన్ని కాపాడడానికి ప్రజల భాగస్వాముతో ముందుకు వెళ్లాలని ఆమె సూచించారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా వాడాల్సిన వస్తువులపై కూడా ప్రజలకు తెలియజేయాలని ఆమె తెలిపారు. మురుగు కాలువల్లో ఎప్పటికప్పుడు పూడిక తీసివేసి శుభ్రంగా ఉండేలా పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. దోమల బెడద నివారించేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక శిబిరాల నిర్వహించాలని ఆమె సూచించారు. కొడంగల్ ను సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దే దిశగా ఇప్పటికే ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మంజూరైన పనులను ఇలాంటి జాప్యం లేకుండా పురోగతి దిశగా పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. అదే విధంగా దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు నిర్లక్ష్య ధోరణితో ఉండకుండా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ పనులు వేగవంతం పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ముందుగా మున్సిపల్ పరిధిలోని ఎంకేపల్లి లో ఏర్పాటు చేస్తున్న పార్కులో అధికారులతో కలిసి పురపాలక పరిపాలన కమిషన్ మరియు డైరెక్టర్ టి.కే. శ్రీదేవి మొక్కలు నాటారు. తదనంతరం పట్టణ కేంద్రంలోని జి.ఎన్. లహోటి కాలనీలోని పార్క్, పట్టణ ప్రకృతి వనంను అదేవిధంగా అమృత్ 2.0 నీటి సరఫరా పథకం కింద నిర్మాణం చేస్తున్న ట్యాంకు పనులను పరిశీలించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఎంఏయుడి జాయింట్ డైరెక్టర్ పల్గున్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.





400 ఎకరాల హెచ్ సి యు భూములను అక్రమంగా అమ్మకానికి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాడుతున్న బిజెపి ఎమ్మెల్యేలను అక్రమ అరెస్టు చేసి కాంచన బాగ్ పిఎస్ కు తరలించడం జరిగింది. ఇందులో అంబర్ పేట డివిజన్ బిజెపి పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎ . యశ్వంత్ ను కూడా అదుపులోకి తీసుకున్నారు.

*కర్మన్ఘాట్ జూన్ 10 (సమయం న్యూస్)*

## పంటకాలువలు సాగునీటి ధరలు కాకుండా
# ఇప్పుడు అక్రమ నిర్మాణాల వీధులుగా మారిపోయాయి

బోధన్. జూన్ 10. సమయం న్యూస్ : సాలూరు మండలంలో బస్టాండ్ సమీపంలో రైతుల పంటలకు జీవనాధారమైన కాలువలు ఇక చరిత్రగా మిగిలిపోయే పరిస్థితి. పలు శాశ్వత షాపులు, గోడలతో కూడిన నిర్మాణాలు పంట కాలువలపై పుట్టుకొచ్చాయి. ఇవి సాధారణ ప్రజలు కాదు... "మమ్మల్ని ఏమి చేయలేరు" అన్న ధైర్యంతో కొంతమంది బడా బాబులే ఈ భూ ఆక్రమణలకు తెరలేపారు.వీటిని నిర్విరామంగా రెంటుకు ఇస్తూ వ్యాపారం చేస్తుండగా, చిన్నపాటి షాపులు పెట్టే సామాన్యులపై మాత్రం నోటీసులు, ఇస్తూ బెదిరింపులు, వసూళ్లతో హడావుడి. చేస్తున్న పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత అధికారులు కొందరితో సెటిల్మెంట్లు చేసుకుంటూ ఈ ఆక్రమణలను కన్నపాపలా చూసే పరిస్థితి కనిపిస్తోంది.ఇక డ్రైనేజ్ నీరు వెళ్లే మార్గాలు మూసుకుపోయి, కాలువల్లోని నిల్వ నీటి దుర్వాసనతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణం కావడం ఖాయం. ఇది కేవలం అక్రమ నిర్మాణాల సమస్య మాత్రమే కాదు - ఇది రైతుల హక్కులపై నేరప్రకటన.ప్రజల ప్రశ్నలు స్పష్టంగా ఉన్నాయిరెవెన్యూ అధికారులు ఎక్కడ,పంచాయతీ సిబ్బంది ఎందుకు మౌనంగా ఉన్నారు,అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అని ప్రజలు కోరుకుంటున్నాను ఇకనైనా అధికారులు మేలుకుని, పంటకాలువలపై వున్న ఈ అక్రమ నిర్మాణాలను తొలగించి రైతులకు వారి హక్కులను తిరిగివ్వాలి. ప్రజల ఆగ్రహాన్ని పరీక్షకు పెట్టకండి - రేపటికి ఇది పెద్ద ఉద్యమంగా మారే ప్రమాదం ఉందని ప్రజలు అనుకుంటున్నారు











## సీట్ విచారణకు ప్రభాకర్ రావు హాజరు..

హైదరాబాద్: తెలంగాణ ఫోన్ త్యాపింగ్ కేసులో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ కు ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు చేరుకున్నారు. ఫోన్ టాపింగ్ కేసులో సీట్ విచారణకు ప్రభాకర్ రావు సోమవారం హాజరయ్యారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావును విచారించేందుకు సీట్ అధికారులు ప్రశ్నావళి సిద్ధం చేసుకున్నారు. ఈ క్రమం లోనే అమెరికా నుంచి ఆదివారం రాత్రి ఆయన హైదరాబాద్‌కు చేరుకున్నట్లు నిఘా వర్గాలు ధృవీకరించాయి. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రద్దు అయిన తన పాస్ పోర్ట్‌ను తిరిగి చెల్లుబాటు లోకి తెచ్చి దానిపై ట్రావెల్ డాక్యుమెంట్ అనుమతి వచ్చేలా పోలీసులు చర్యలు తీసుకోవడంతో 15 నెలల తర్వాత ప్రభాకర్ రావు నగరానికి చేరుకున్నారు. హైదారాబాద్ లోని శంషాబాద్ విమానాశ్రయంలో అడుగు పెట్టగానే ఆయన్ను ఇమిగ్రేషన్ అధికారులు అదుపు లోకి తీసుకున్నారు. ఆయన మీద లుక్ అవుట్ నోటీసు, రెడ్ కార్నర్ నోటీసులు ఉండటంతో ఇమిగ్రేషన్ అధికారులు పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చారు. అంతకుముందు, ఈ నెల 6 తేదీన ప్రభాకర్ రావుకు స్వదేశానికి తిరిగి వచ్చేందుకు ఇండియన్ ఎంబసీ నుంచి అనుమతులు వచ్చినట్లు తెలిసింది..



# కర్ణాటకలో మరోసారి కులగణన.. కాంగ్రెస్ హైకమాండ్ సూచన



ఢిల్లీ: కర్ణాటక ప్రభుత్వానికి కాంగ్రెస్ అధిష్ఠానం కీలక సూచన చేసింది. రాష్ట్రంలో మరోసారి కులగణన చేపట్టే అంశాన్ని పరిశీలించాలని సూచించింది. నిర్ణీత కాలపరిమితి లోగా తిరిగి కులగణన చేపట్టాలని సీఎం సిద్ధరామయ్యకు సూచించింది. ఈ మేరకు దిల్లీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులతో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సహా పలువురు నేతలు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ భేటీ అనంతరం కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మీడియాతో మాట్లాడారు. కర్ణాటకలో పరిస్థితులపై సవివరమైన, ఫలవంతమైన చర్చ జరిగిందన్నారు. తాము చర్చించిన ప్రధాన అంశాల్లో కులగణన ఒకటి అన్నారు. ఈ అంశంపై జూన్ 12న కర్ణాటక క్యాబినెట్ ప్రత్యేక సమావేశమై చర్చిస్తుందని తెలిపారు. కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన కులగణన విధానాన్ని తాము సూత్రప్రాయంగా ఏకీభవిస్తున్నప్పటికీ.. లెక్కింపు ప్రక్రియకు సంబంధించి కొన్ని వర్గాల్లో ఆందోళనలు ఉన్నాయన్నారు. గతంలో చేపట్టిన కుల గణన సమాచారం దాదాపు పదేళ్ల క్రితానిది గనక నిర్ణీత కాలపరిమితి (6080 రోజుల్లో) లోగా తిరిగి కులగణన చేపట్టే అంశాన్ని పరిశీలించాలని కర్ణాటక సీఎంకు పార్టీ సూచించిందన్నారు. దీనిపై సీఎం సిద్ధరామయ్య మరిన్ని వివరాలను అందిస్తారని చెప్పారు. అలాగే, ఈ భేటీలో కర్ణాటకలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన విషాద ఘటనపైనా చర్చించినట్లు వేణుగోపాల్ తెలిపారు. తొక్కిసలాట ఘటన, తదనంతర పరిణామాలను కాంగ్రెస్ అగ్రనేతలకు కర్ణాటక సీఎం, పీసీసీ చీఫ్ వివరించారని తెలిపారు. ప్రతి ఒక్కరి ప్రాణాన్ని తమ పార్టీ ఎంతో విలువైనదిగా భావిస్తుందన్న కేసీ వేణుగోపాల్.. ఈ దురదృష్టకర ఘటనలో ఏం జరిగిందో స్పష్టంగా తెలుసుకొనేందుకు ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించిందన్నారు. ప్రజానుకూల వైఖరితో తమ పార్టీ ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కర్ణాటకను నిర్లక్ష్యం చేస్తోం దని విమర్శించారు. కర్ణాటక పట్ల కేంద్ర ప్రభుత్వం తీరు ఆమోద యోగ్యం కాదన్నారు. 2015లో కర్ణాటక వెనుకబడిన వర్గాల కమిషన్ జస్టిస్ కాంతరాజ నేతృత్వంలో కులగణన చేపట్టగా, ఈ డేటా ఆధారంగా కె.జయప్రకాశ్ హెగ్డే నేతృత్వంలో పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి గతేడాది సర్కారుకు సమర్పించిన విషయం తెలిసిందే. కులగణన, ఆర్థిక, సామాజిక సమీక్షపై రూపొందించిన ఈ నివేదికను కర్ణాటక సర్కారు గతంలో ఆమోదించింది. నిపుణులు రూపొందించిన ఈ నివేదికపై భిన్నాభిప్రాయాలు, పలు వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ తాజా

## కర్ణాటకలో ముడా కుంభకోణం..
# రూ.100 కోట్ల విలువైన ఆస్తులు జప్తు




కర్ణాటకలో మైసూరు నగరాభివృద్ధి సంస్థ(ముడా) స్థలాల పంపిణీ స్కామ్‌లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రూ.100 కోట్లు విలువైన 92 స్థిరాస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జప్తుచేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈ చర్యలు తీసుకుంది. మైసూరు లోకాయుక్త పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కేసు నమోదు చేసి విచారణ చేస్తోంది. ఆ ఆస్తులన్నీ ప్రముఖ వ్యక్తులకు చెందిన బినామీల చేతిలో ఉన్నాయని పేర్కొంది. కర్ణాటకలో ముడా స్కామ్ కలకలం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ కేసులో గతంలో సీఎం సిద్ధరామయ్యపై కేసు కూడా నమోదైంది. 'ముడా' స్థలాల కేటాయింపుల్లో సిద్ధరామయ్య కుటుంబసభ్యులు లబ్ధి పొందటం, అందుకు ముఖ్యమంత్రి అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లు దాఖలాలతో సామాజిక కార్యకర్త టి.జె.అబ్రహం గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయనతో పాటు స్నేహమయి కృష్ణ, ప్రదీప్‌కుమార్ ముఖ్యమంత్రిపై ఫిర్యాదు చేశారు. వాటి ఆధారంగా గతేడాది సీఎంను విచారించాలంటూ గవర్నర్ ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే విచారణ అనంతరం ఈ స్కామ్‌లో సిద్ధూ, ఆయన బంధువుల పాత్ర లేదంటూ కర్ణాటక లోకాయుక్త పోలీసులు క్లీన్‌చిట్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ ఒత్తిడితోనే లోకాయుక్త పోలీసులు ముఖ్యమంత్రికి క్లీన్‌చిట్ ఇచ్చినట్లు అప్పట్లో భాజపా ఆరోపించింది.

# ఎన్సీపీ ముక్కలవుతుందని అసలు ఊహించలేదు

పుణె: నేషనల్ కాంగ్రెస్ పార్టీ ముక్కలవుతుందని కలలోనైనా ఊహించలేదని ఆ పార్టీ సహవ్యవస్థాపకుడు, ప్రస్తుత ఎన్సీపీ (ఎస్పీ)అధ్యక్షుడు శరద్ పవార్ అన్నారు. పార్టీ చీలిపోయినా సవాళ్లను ఎదుర్కొని కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లిన నాయకులు, కార్యకర్తలను ఆయన అభినందించారు. ఎన్సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రారంభం నుంచి పార్టీ ఎన్నో సవాళ్లను, ఒడిదొడుకులను ఎదుర్కొందని చెప్పారు. అయినప్పటికీ నిరుత్సాహపడకుండా పార్టీని ముందుకు తీసుకెళ్లినట్లు తెలిపారు. ''పార్టీ ముక్కలవుతుందని అసలు ఊహించలేదు. కానీ, కొద్ది మంది వ్యక్తుల భావజాలాలు పార్టీని విడగొట్టాయి. దాని గురించి పెద్దగా మాట్లాడదలచుకోలేదు. పార్టీ సిద్ధాంతాలను నమ్మినవారే అందులో



కొనసాగగలరు. రానున్న ఎన్నికల్లో సరికొత్త మలుపులు చూస్తారు. పార్టీలో ఎవరు చేరుతున్నారు? ఎవరు వెళ్లిపోతున్నారు? తదితర విషయాలేవీ పట్టించుకోవద్దు. మనమంతా కలిసికట్టుగా ప్రజలను ఏకం చేయగలిగితే ఎలాంటి సమస్యలు దరిచేరవు. ప్రజలకు సేవ చేయాలని చాలా మంది నాయకులు కృతనిశ్చయంతో ఉన్నారు. వాళ్లే పార్టీకి బలం, బలగం. అధికారం గురించి ఆలోచించొద్దు. మనమంతా కలిసి ఉంటే.. అది మనల్ని ఫాలో అవుతుంది'' అని పవార్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. మరో రెండు మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని, పార్టీ నాయకత్వమంతా చురుగ్గా పాల్గొని, మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్సీపీ (ఎస్పీ) కొత్త తరం నాయకులను తయారు చేసేందుకు కృషి చేస్తోందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు ఉన్నందున ఏయే చోట్ల వారిని పోటీకి నిలిపితే ప్రయోజనాలు ఉంటాయో ప్రణాళికలు రచించాలని కోరారు. 2023 జులైలో ఎన్సీపీ రెండుగా చీలిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ఉన్న అజిత్ పవార్‌కు పార్టీ పేరు, గుర్తులను ఎన్నికల సంఘం... శరద్ పవార్ వర్గానికి ఎన్సీపీ (ఎస్పీ) పేరును ఖరారు చేసింది.

## రూ.20లక్షల సుపారీ ఇచ్చి..
# భర్తను లోయలోకి తోసేందుకు సహకరించి..!

మేఘాలయలో నవ వధూవరులు అదృశ్యమైన కేసులో వధువు సోనమే పథకం ప్రకారం కిరాయి హంతకులతో భర్త రాజా రఘువంశీని హత్య చేయించినట్లు ప్రాథమికంగా వెల్లడైంది. ఈ కేసులో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆ నిందితులకు ఆమె లక్షల రూపాయల డబ్బు ఆఫర్ చేసినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి రాజా రఘువంశీని హత్య చేసేందుకు తొలుత కిరాయి హంతకులకు సోనమ్ రూ.4లక్షలు ఇవ్వజూపిందని సమాచారం. తర్వాత ఆ మొత్తాన్ని రూ.20లక్షలకు పెంచిందని పోలీసు వర్గాలు వెల్లడించాయి. అలాగే తన భర్త మృతదేహాన్ని లోయలో విసిరేసేందుకు నిందితులకు సహకరించిందని పేర్కొన్నాయి. మే 11న రాజా రఘువంశీతో సోనమ్‌కి వివాహం జరగ్గా.. 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. మే 23 నుంచి వారి ఆచూకీ గల్లంతైంది. అదృశ్యమైన 11 రోజుల తర్వాత రఘువంశీ మృతదేహాన్ని సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలో లోతైన లోయలో పోలీసులు గుర్తించారు. అతడి శరీరంపై కత్తి గాయాలు ఉండటంతో పోలీసులు హత్యగా అనుమానించారు. అతడి తలకు బలమైన గాయాలు, శరీరంపై కత్తి గాయాలు అయినట్లు శవ పరీక్షలో తాజాగా తేలింది. ఇదిలాఉంటే.. నిందితులు, మృతుడు ఒకే ప్రాంతానికి చెందిన వారు కావడంతో మేఘాలయలో ఎదురుపడ్డ వారు మాట్లాడుకున్నారని తెలుస్తోంది. ఇండోర్‌కు చెందిన విశాల్‌సింగ్ చౌహాన్ (22), రాజ్‌సింగ్ కుశ్వాహా (21), ఉత్తర్‌ప్రదేశ్‌లోని లలిత్‌పుర్‌కు చెందిన ఆకాశ్ రాజ్‌పుత్ (19)ను ఈ కేసులో అరెస్టు చేశారు. రఘువంశీని తాను చంపించలేదని, తననే ఎవరో అపహరించారని సోనమ్ చెప్పడం గమనార్హం. కేసులో అరెస్టయిన రాజ్ కుశ్వాహాతో సోనమ్‌కు సాన్నిహిత్యం ఉందని సమాచారం. అతడే ఈ హత్య



ప్లాన్‌ను నడిపించాడని పోలీసులు వర్గాలు తెలిపాయి. అంతా సోనమ్, కుశ్వాహా ప్లాన్ ప్రకారమే జరిగింది. అయితే హత్యకు వారు ఉపయోగించిన పదునైన ఆయుధంతో అంతా తారుమారు అయినట్లు తెలుస్తోంది. ''ఇలాంటి ఆయుధాన్ని సాధారణంగా మేఘాలయలో ఉపయోగించరు. దాంతో బయటివ్యక్తి ప్రమేయం ఉందని మాకు అనుమానం వచ్చింది. తర్వాత మేం కాల్ రికార్డులను పరిశీలించాం'' అని పోలీసు అధికారి వెల్లడించారు.

# ప్రైవేటు పాఠశాల ఫీజుల నియంత్రణపై ఆర్డినెన్స్

దిల్లీ: ముఖ్యమంత్రి రేఖా గుప్తా నేతృత్వంలోని దిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రైవేటు పాఠశాలలు వసూలు చేసే ఫీజులను నియంత్రించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. ఈ మేరకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు దిల్లీ విద్యాశాఖ మంత్రి ఆశిష్ సూద్ తెలిపారు. దిల్లీ స్కూల్ ఎడ్యుకేషన్ బిల్ 2025ను ఆర్డినెన్స్ రూపంలో తీసుకొచ్చినట్లు చెప్పారు. ఏప్రిల్ 1, 2025 తేదీ నుంచి దీనిని అమల్లోకి తీసుకొస్తామని చెప్పారు. ''ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ రోజు ఎంతో సంతోషాన్నిస్తుంది. ప్రైవేటు పాఠశాలల ఫీజుల నియంత్రణకు తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా రాష్ట్రపతి ఆమోదం



కోసం పంపిస్తాం. అనంతరం ఓ దీనిని చట్టంగా రూపొందిస్తాం'' అని మంత్రి వెల్లడించారు.

# మోదీ సర్కారు దేశ భద్రతను బలోపేతం చేసింది : రాజ్‌నాథ్ సింగ్

దేహ్రాదూన్: ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వివరించారు. 11 ఏళ్ల పాలనలో దేశ భద్రతను మరింత బలోపేతం చేశామని అన్నారు. దేహ్రాదూన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ''గత 11 ఏళ్లలో మోదీ సర్కారు దేశ భద్రతను బలోపేతం చేసేందుకు ఎంతో కృషి చేసింది. దేశ భద్రత విషయంలో కేంద్రం వ్యవహార శైలి మారింది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఇది స్పష్టమైంది. భారత చరిత్రలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తీసుకున్న అతి పెద్ద చర్య. దీన్ని ప్రపంచమంతా చూసింది.'' అని రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. కాగా.. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి



పాల్పడిన సంగతి తెలిసిందే. పురుషులే లక్ష్యంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి తాము బాధ్యులమని పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు చెందిన ''ది రెసిస్టెన్స్ ఫ్రంట్'' బాధ్యత ప్రకటించుకుంది.

# 4వ తరగతి నాటి కొట్లాట..50 ఏళ్ల తర్వాత ప్రతీకార దాడి!

చిన్ననాటి స్నేహితులు 50ఏళ్ల తర్వాత కలిస్తే..ఇన్నేళ్ల తర్వాత కలిసిన మిత్రుడిని చూసి మురిసిపోతుంటారు. అప్పట్లో వారు గడిపిన క్షణాలు, చేసిన అల్లరి గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడుపుతారు. ఆ స్నేహబంధాన్ని ఇలాగే కొనసాగించాలని అనుకుంటారు. కానీ కేరళలోని కొందరు స్నేహితుల ప్రవర్తన మాత్రం ఇందుకు పూర్తి విరుద్ధంగా ఉంది. చిన్నప్పుడు స్నేహితుడు కొట్టాడనే కోపంతో దాదాపు 50 ఏళ్ల అనంతరం ఓ వ్యక్తి తన మిత్రుడిపై దాడి చేశాడు. అసలేమయ్యిందంటే? కేరళలోని కాసర్‌గోడ్ జిల్లాకు చెందిన బాలకృష్ణన్, వీజే బాబులు సుమారు 50 ఏళ్ల



క్రితం స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కలిసి చదువుకున్నారు. వారు 4వ తరగతిలో ఉన్నప్పుడు వీజే బాబు, బాలకృష్ణన్ మధ్య గొడవ జరగడంతో బాలకృష్ణన్‌ను అతడు కొట్టాడు. కొద్దిరోజులకు వారు ఆ పాఠశాల నుంచి వెళ్లిపోయారు. ఇటీవల బాలకృష్ణన్ అతడి స్నేహితుడు మాథ్యూతో సరదాగా బయటకు వెళ్లిన సమయంలో వారిని వీజే బాబు కలిశారు. అయితే చిన్ననాడు బాబు తనను కొట్టాడనే విషయాన్ని మనసులో పెట్టుకున్న బాలకృష్ణన్ మాటల మధ్యలో నాలుగో తరగతిలో ఉన్నప్పుడు తనను ఎందుకు కొట్టావని ప్రశ్నించాడు. అనంతరం అతడిపై దాడి చేశాడు. మాథ్యూ కూడా వీజే బాబుని తీవ్రంగా కొట్టడంతో గాయాలపాలైన బాబు పోలీసులను ఆశ్రయించాడు. దీంతో ఆశ్చర్యపోయిన పోలీసులు బాలకృష్ణన్, మథ్యూను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ప్రస్తుతం బాధితుడు కన్నూరులోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# శ్రీకాకుళం జిల్లాలో రోడ్డు ప్రమాదం.. ముగ్గురి మృతి

కోటబొమ్మాళి: శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం ఎత్తురాళ్లపాడు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. జాతీయ రహదారిపై కోటబొమ్మాళి శ్రీకాకుళం మార్గంలో జరిగిన ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందారు. వివరాల్లోకి వెళితే.. ఒడిశాకు చెందిన తండ్రీకుమార్తెలు సుశాంత్ కుమార్ (52), సంతోషి (3)తో పాటు గోకుల పండా (33) కారులో సింహాచలం వెళ్తున్నారు. ఎత్తురాళ్లపాడు వద్ద కారు ఆపి కాలకృత్యాల కోసం దిగారు. ఈ క్రమంలో ఓ వాహనం వారిని ఢీకొట్టింది. తీవ్రగాయాలపాలైన ఆ ముగ్గురినీ శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు. తండ్రీకుమార్తెలది గంజాం జిల్లా మైసంపూర్ గ్రామం. గోకుల పండా బ్రహ్మపురలోని గేట్ బజార్ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.


# కౌంటీ క్రికెట్ ఆడనున్న రుతురాజ్ గైక్వాడ్



భారత యువ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ కౌంటీ క్రికెట్ ఆడనున్నాడు. అతడిని జట్టులోకి తీసుకుంటున్నట్లు యార్క్‌షైర్ ప్రకటించింది. కౌంటీ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు, వన్డే కప్‌నకు రుతురాజ్ అందుబాటులో ఉంటాడు. కౌంటీ ఛాంపియన్ షిప్‌లో భాగంగా జులైలో సర్రేతో జరిగే మ్యాచ్‌లో రుతురాజ్ యార్క్‌షైర్ జట్టుతో చేరతాడు. సీజన్ ముగిసే వరకు జట్టులోనే ఉంటాడు. ప్రస్తుతం రుతురాజ్ ఇంగ్లండ్‌లోనే ఉన్నాడు. ఇంగ్లండ్ లయన్స్, భారత్‌ఎ మధ్య రెండు అనధికార టెస్టుల కోసం అక్కడికి వెళ్లాడు. అయితే, ఈ రెండు టెస్టుల్లో రుతురాజ్‌కు ఆడే అవకాశం రాలేదు. 'ఇంగ్లండ్ దేశవాళీ సీజన్‌లో యార్క్‌షైర్ జట్టులో చేరుతున్నందుకు నేను సంతోషిస్తున్నాను. ఈ దేశంలో క్రికెట్ అనుభవం సంపాదించడం నా లక్ష్యం. యార్క్‌షైర్ కంటే ఇంగ్లండ్‌లో పెద్ద క్లబ్ మరొకటి లేదు' అని రుతురాజ్ పేర్కొన్నాడు. సచిన్ తెందూల్కర్, యువరాజ్ సింగ్, ఛెతేశ్వర్ పుజారా కూడా యార్క్‌షైర్ తరఫున ఆడారు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్‌కు కెప్టెన్‌గా ఉన్న రుతురాజ్ కొన్ని మ్యాచ్‌ల తర్వాత మోచేయి గాయం బారినపడి సీజన్ మొత్తానికి దూరమైన సంగతి తెలిసిందే.

# కొత్త తరం ఫ్యాబ్-4 ఎవరో చెప్పిన కేన్ విలియమ్సన్.. భారత్ నుంచి ఇద్దరు ఆటగాళ్లు

న్యూజిలాండ్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ తన తర్వాతి తరంలో అన్ని ఫార్మాట్‌లలో ఆధిపత్యం చెలాయించే ఆటగాళ్లు ఎవరో అంచనా వేశాడు. ఇద్దరు భారత ఆటగాళ్లు ఉండటం విశేషం. న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ మార్టిన్ క్రోవ్ 2014లో విలియమ్సన్, జో రూట్, స్టీవ్ స్మిత్, విరాట్ కోహ్లీని ఫ్యాబ్ 4గా అభివర్ణించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఈ నలుగురిని ఫ్యాబ్ 4గా పరిగణిస్తున్నారు. ఇప్పుడు ఈ ఆటగాళ్ల కెరీర్ చరమాంకానికి వచ్చింది. దీంతో కొత్త తరం ఫ్యాబ్ 4 ఎవరనే చర్చ మొదలైంది. ఇటీవల విలియమ్సన్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొనగా అతనికి ఇదే ప్రశ్న ఎదురైంది. దీనికి కేన్ ఇలా స్పందించాడు. 'అన్ని ఫార్మాట్ల పరంగా చూసుకుంటే యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రచిన్ రవీంద్ర, హ్యారీ బ్రూక్ ఈ జాబితాలో ముందుంటారు. కామెరూన్ గ్రీన్ కూడా రేసులో ఉన్నాడు. వీరంతా అత్యుత్తమ ఆటగాళ్లు.



ఇప్పటివరకు అన్ని ఫార్మాట్‌లలో అద్భుతమైన ప్రదర్శన చేశారు. పైగా వీరందరూ యువ ఆటగాళ్లు. ఇప్పుడిప్పుడే కెరీర్‌పరంగా ఎదుగుతున్నారు' అని విలియమ్సన్ పేర్కొన్నాడు. కొంతకాలంగా గిల్, జైస్వాల్, బ్రూక్, రచిన్ రవీంద్ర తమ తమ దేశాల తరఫున అదరగొడుతున్న సంగతి తెలిసిందే. గిల్ ఇటీవల భారత టెస్టు కెప్టెన్‌గా ప్రమోషన్ పొందాడు. 23 ఏళ్ల యశస్వి జైస్వాల్ టెస్టుల్లో తనదైన మార్కు చూపించి తక్కువ కాలంలోనే జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగాడు. టీ20ల్లోనూ అదరగొడుతున్నాడు. అయితే, జైస్వాల్‌కు వన్డేల్లో పెద్దగా అవకాశం దక్కలేదు. ఇప్పటివరకు ఒకే వన్డే మ్యాచ్ ఆడాడు. ఇంగ్లాండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్ 25 టెస్టుల్లో 58.47 సగటుతో 2,339 రన్స్ చేశాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లోనూ రాణిస్తున్నాడు. వన్డే, టీ20 జట్టుకు కెప్టెన్‌గానూ వ్యవహరిస్తున్నాడు. కివీస్ బ్యాటర్ రచిన్ రవీంద్ర టెస్టులు, వన్డేల్లో రాణిస్తున్నాడు. టీ20ల్లో మాత్రం అతను పెద్దగా ప్రభావం చూపట్లేదు.

# 'ఉస్తాద్ భగత్‌సింగ్'.. షూటింగ్‌లో పాల్గొన్న పవన్ కల్యాణ్




ఇప్పటికే అంగీకరించిన సినిమాలను నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల 'హరిహర వీరమల్లు', 'ఓజీ' చిత్రాల షూటింగ్ కంప్లీట్ చేసిన ఆయన ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్' సెట్స్‌లో అడుగుపెట్టారు. హైదరాబాద్‌లో ప్రారంభమైన ఆ సినిమా కొత్త షెడ్యూల్ షూటింగ్‌లో పవన్ మంగళవారం పాల్గొన్నారు. పవన్ రాకతో ఆ మూవీ సెట్స్‌లో సందడి నెలకొంది. పవన్‌తోపాటు ఇతర కీలక పాత్రధారులు షూటింగ్‌కు హాజరయ్యారు. సూపర్‌హిట్ మూవీ 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్ దర్శకుడు హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రమిది. ఎప్పుడో ప్రారంభమైన ఈ మూవీ వాయిదా పడుతూ వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సినిమాని కూడా పవన్ త్వరగా పూర్తి చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్. క్రిష్, ఎ.ఎం. జ్యోతికృష్ణ తెరకెక్కించిన హిస్టారికల్ మూవీ 'హరిహర వీరమల్లు' ఈ నెల 12న విడుదల కావాల్సి ఉండగా.. వాయిదా పడింది. కొత్త రిలీజ్ డేట్‌ని టీమ్ త్వరలోనే ప్రకటించనుంది. సుజీత్ తెరకెక్కిస్తున్న 'ఓజీ' దసరా సందర్భంగా సెప్టెంబరు 25న విడుదల కానుంది. ఈ రెండు సినిమాలతో అభిమానులకు ఈ ఏడాది వినోదం పంచనున్నారు పవన్.

## సినిమా

# అదే మన గిఫ్ట్



ప్రపంచానికి ఇండియా ఇచ్చిన గిఫ్ట్ యోగా అని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. జూన్ 21న యోగా దినోత్సవాన్ని అందరూ కలిసి సెలబ్రేట్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ విషయంపై ట్విట్టర్‌వేదికగా పోస్ట్ పెట్టారు. 'ఫోకస్ వల్ల ఫిట్‌నెస్ పెరుగుతుంది. యోగా చేస్తే ఈ రెండూ వస్తాయి. వరల్డ్‌కు మన దేశం ఇచ్చిన బహుమతి యోగా. సరిహద్దులు దాటి దీన్ని సెలబ్రేట్ చేసుకుందాం' అంటూ ట్వీట్‌చేశారు. ఇక మెగాస్టార్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. బ్యాక్ టు బ్యాక్ షూటింగ్స్‌లో పాల్గొంటూ సూపర్ స్పీడ్‌తో దూసుకుపోతున్నాడు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిత్రీకరణ ప్రారంభంకాగా.. ఇటీవలే ఫస్ట్ షెడ్యూల్‌ను కంప్లీట్‌చేశారు. నెక్స్ట్ షెడ్యూల్‌కోసం చిరంజీవితో పాటు టీమ్‌అంతా డెహ్రాడూన్‌వెళ్లారు. అక్కడ ఓ సాంగ్‌తో పాటు కీలక సన్నివేశాలను చిత్రీకరించబోతున్నట్లు సమాచారం. ఇక ఈమూవీలో లేడీ సూపర్‌స్టార్‌నయనతార హీరోయిన్‌గా నటిస్తోంది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్‌అందిస్తున్నాడు. వచ్చే సంక్రాంతికి సినిమా రిలీజ్ చేయనున్నట్టు ఇప్పటికే అనౌన్స్‌చేశారు మేకర్స్.

# చీరలో వయ్యారాలు



'నన్ను దోచుకుందువటే' మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన యంగ్ బ్యూటీ నభా నటేశ్. ఆ తర్వాత 'అదుగో' సినిమాలో నటించినప్పటికీ అంతగా ఫేమ్ అందుకోలేకపోయింది. కానీ రామ్ పోతినేనికి జోడిగా నటించిన 'ఇస్మార్ట్ శంకర్' చిత్రంతో ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది. దీంతో ఈభామకు వరుసగా ఆఫర్లు క్యూ కట్టాయి. డిస్కో రాజా, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మాస్ట్రో, 'డార్లింగ్' వంటి సినిమాల్లో నటించి మెప్పించింది. అయితే ఒకింత గ్యాప్ తర్వాత మళ్లీ 'స్వయంభు' సినిమాతో రీ ఎంట్రీ ఇస్తోంది నభా. ఇందులో నిఖిల్ సరసన యాక్షన్ పీరియాడిక్ డ్రామాలో కనిపించనుంది. దీంతో పాటు పాన్‌ఇండియా మూవీ 'నాగాభరణం'తోనూ అలరించనుంది. మరికొన్ని చిత్రాలు నభా లైనప్‌లో ఉన్నాయి. ఇక సినిమాల్లో బిజీగా ఉన్నప్పటికీ సోషల్‌మీడియాలో మాత్రం ఫ్యాన్స్‌తో టచ్‌లోనే ఉంటుంది ఈవయ్యారి. ఎప్పటికప్పుడు లేటెస్టు పిక్స్‌షేర్‌చేస్తూ కుర్రాళ్ల మనసును దోచేస్తుంది. తాజాగా ట్రెడిషనల్ లుక్‌లో నభా మెరిసిపోయింది. బంగారు రంగు చీర, మెరూన్ బ్లౌజ్‌తో నడుము అందాలు చూపిస్తూ వయ్యారాలు ఒలకబోస్తోంది. అరుణోదయ కాంతుల్లో సన్నివేశాలుగా కనిపించే ఈ ఫొటోలు ఇప్పుడు అభిమానుల మనసులను గెలుచుకుంటున్నాయి. రెట్రో టచ్‌తో మిళితమైన ఈ స్టిల్‌తో నభా అందాలను మరింత కొత్తగా ఎలివేట్‌చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ వయ్యారి ఈ పిక్స్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



”

రాశి సింగ్ తాజా పూల చీర చిత్రం ప్యూర్ గ్రేస్ రాశి సింగ్ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో తన ఫాలోవర్లను ఆకట్టుకున్న తాజా మరియు సొగసైన లుక్‌ను షేర్ చేసింది.

# నెట్ ఫ్లిక్స్‌లో థగ్ లైఫ్!

విలక్షణ నటుడు కమల్ హాసన్, త్రిష, శింబు, నాజర్, జోజు జార్జ్ తదితరులు నటించిన సినిమా థగ్ లైఫ్. భారీ అంచనాలతో థియేటర్లలోకి వచ్చింది కానీ దురదృష్టవశాత్తు ఉదయం షో నుండే బాక్సాఫీస్ వద్ద బోల్తా పడింది. కమల్ హాసన్, మణిరత్నం, ఎఆర్ రెహమాన్ ల శక్తివంతమైన కాంబో ఉన్నప్పటికీ, ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ప్రమోషన్ల సమయంలో, కమల్ హాసన్ థగ్ లైఫ్ ఎనిమిది వారాల పాటు థియేటర్లలో ఆ తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్ ఉంటుందని చెప్పారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పేలవమైన ప్రదర్శన తర్వాత, డిజిటల్ విడుదలపైనే ఆశలు పెట్టుకున్నారు మేకర్స్. ఈ నేపథ్యంలో ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌తో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. చర్చలు సఫలమైతే ఒక నెలలోపు ప్లాట్‌ఫామ్‌లోకి రావచ్చు. ప్రస్తుతానికి, నెట్‌ఫ్లిక్స్ ముందస్తు విడుదలకు అంగీకరిస్తుందా? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది.



Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.